THE ANDHRA PATRIKA - MADRAS.

6 పేజీలు వెల 1 అణా.

బళ్లారిని ఆంధ్రలో చేర్చేవరకూ విశ్రమించమని పురప్రముఖుల దీక్ష
—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

318574

రాజధాని సమస్య ఇంత రభస కావడానికి కారకులు ఎవరు?
—2 వ పేజీ

Regd. No. M. 1118 సంపుటం 40. సంచిక 70 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO బుధవారము 10-6-1953

'ప్రపంచ శాంతిసాధనకు అత్యంత అనుకూల పరిస్థితి ఏర్పడింది'

విజయవాడ పారిశ్రామిక కార్మికులకు గృహవసతి

కేంద్ర ప్రభుత్వ గృహ శాఖామంత్రి వివరణ

కోయంబత్తూరు, జూన్ 8 విజయవాడ, వుయ్యూరు, డాల్మియాపురం, మణ పారీలలో పారిశ్రామిక కార్మికులకు నివాసాలు కట్టేందుకు ద్రవ్యసహాయంకోసం పెట్టుకున్న 5 దరఖాస్తులను కేంద్రప్రభుత్వంవారు ఆమోదించారనీ, ఇంకా 14 దరఖాస్తుల విచారణలో వున్నవనీ భారత ప్రభుత్వ సప్లయి, మరమత్తు గృహనిర్మాణశాఖ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు యిక్కడి ప్రకటించారు

సర్దార్ స్వర్ణసింగు నేటి ఉదయం ఉదకమండలము నుంచి యిక్కడికి వచ్చారు పారిశ్రామిక కార్మికులకు నివాసాలకు ద్రవ్య సహాయం కోసం పెట్టుకున్న దరఖాస్తులకు సంబంధించిన విషయాలను మిల్లు యజమానులతో చర్చించి, ప్రభుత్వ వ్యవహారాలశాఖలను, చెరుకు అభివృద్ధి సంస్థను తనిఖీ చేసి మద్రాసుకు బయలుదేరి వెళ్లారు.

ఇట్టి ఇండ్ల కయ్యే ఖర్చులో 100 కి 25 వంతులు పబ్లిక్ రూపములో, 100 కి 87½ వంతులు ఋణాల రూపములో కేంద్ర ప్రభుత్వం యిస్తుందని, ఈ ఋణాలను 15 వాయిదాలలో తీర్చాలని, తక్కిన జానిని యజమానులు భరించాలని మంత్రి వివరించారు. పారిశ్రామిక సంస్థల యజమానులు, కార్మికుల సహకార సంఘాలను కలుకొని, కార్మికులు ఈ పథకంవల్ల లాభం పొందేటట్లు చేయాలని మంత్రి ఉద్బోధించారు.

త్వరలో ప్రపంచ శాంతి ఏర్పడే అవకాశం

అమృతకౌర్‌కు రష్యా విదేశాంగమంత్రి చెప్పిన విషయం

మాస్కో, జూన్ 8: కొరియాలోను, ప్రపంచంలోను శాంతినిర్వహిస్తుందన్న ఆశను రష్యా విదేశాంగ మంత్రి తనతో గతివారంలో మాట్లాడుతూ వ్యక్తంచేసి వున్నట్లు భారత ఆరోగ్యమంత్రి శ్రీమతి రాజకుమారీ అమృత్ కౌర్ నేడిచ్చిన విజ్ఞప్తిలో వెల్లడిచేశారు.

రష్యా విదేశాంగమంత్రి మాలటోవ్‌తో తాను ఆరోగ్య సమస్యలూ ఇంకా ఇతర సమస్యలను గూర్చి చర్చించి వున్నట్లు గూడా ఆమె ఈ సందర్భంలో వెల్లడి చేశారు.

రష్యాలో అనధికార హోదాలో రెండు వారాల పాటు పర్యటించి, అచ్చటి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆరోగ్యవిధానాలు, సమకూరుస్తున్న వైద్యసౌకర్యాలను పరిశీలించడానికి గాని ఇండియా రాయబారికి అతిథిగా ఆమె ఈ రష్యాకు వచ్చారు. ఈ సందర్భంలో ఆమె అప్పుడే యుజబెక్, మధ్య ఆసియా, బ్లాక్ సీ ప్రాంతాల్లో రష్యా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య వైద్య వసతులను దర్శించి నేడే ఆమె మాస్కోకు చేరుకున్నారు.

ఈ రష్యాప్రభుత్వం ప్రజలకు సమకూర్చిన ఈ వసతులను, ముఖ్యంగా పసిపిల్లల విషయమై వారు వహిస్తున్న శ్రద్ధను ఆమె నేడు అభినందించారు. ఇండియాలో కూడా రైతులకు కార్మికులకు ఇట్టి వసతులను చేకూర్చవలసిందిగా తాను ఇండియా ప్రభుత్వానికి విన్నవించుకుంటానని ఆమె ఈ సందర్భంలో వ్యక్తంచేసారు.

కొరియా ఒప్పందంపై ప్రధాని నెహ్రూ వ్యాఖ్య

భారతదేశం తనబాధ్యతలను నిర్వహింపగలదనిస్పష్టీకరణ

లండన్, జూన్ 8: కొరియాలో ఇప్పుడు యుద్ధ ఖైదీల విషయమైన తగాదాను గురించి సమితి ప్రతినిధుల మధ్య, కమ్యూనిస్టు ప్రతినిధులమధ్య ఒప్పందం కుదిరిందిగనుక ఇక అచ్చట యుద్ధ విరమణ కుదురుతుందని మనం ఆశించవచ్చునని భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు లండన్ పత్రికా సంపాదకులతో మాట్లాడుతూ అన్నారు.

"ఇప్పుడు ఈ ఒప్పందం కుదిరినంతమాత్రంచేత కొరియాలో అన్నికష్టాలు తీరినట్లు అర్థం చెప్పేందుకు వీలు లేదు. అయితే ఇప్పుడు ఈ ఒప్పందంతో మనం సరియైనమార్గంలో పడ్డామని మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు" అని ఈ సందర్భంలో ఆయన వ్యక్తం చేసారు

కొరియాలో ఈ ఒప్పందం మూలంగా ఏర్పడిన పరిస్థితి అత్యంతం శుభకరంగా వున్నది. ఇందువల్ల ఒక్క కొరియాలోనే గాక, ప్రపంచంలో తక్కిన అన్నిచోట్లగూడా ఏర్పడివున్న జటిల సమస్యలను పరిష్కరించుకోడానికి వీలు కల్గవచ్చు ఒక్క పసిఫిక్ వ్యవహారాలను గూర్చే కాక, తక్కిన అన్ని ప్రాంతాల వ్యవహారాలను అనుకూలమైన వాతావరణంలో చర్చించుకోవచ్చు. అంతేగాని ఇందువల్ల ఏవో అభూతమైన మహత్తులు జరిగిపోతాయని ఆశించడం తప్పు. మనం పరియోధ మార్గంలో పడ్డాం. అందువల్ల పరియోధ ఫలితాలను సాధించవచ్చు అని ఆయన తన విశ్వాసాలను విపరంగా వ్యక్తం చేస్తూ అన్నారు

కొరియా ఈవిధమైన అనుకూల వాతావరణం ఏర్పడ్డానికి కారణమైన అన్ని రాజ్యాల వారిని నెహ్రూ ఈసందర్భంలో అభినందించారు. ముఖ్యంగా ఈ విషయంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌ను, చైనా పీపుల్సు రిపబ్లిక్ ప్రభుత్వాన్ని, బ్రిటిషు ప్రభుత్వాన్ని అభినందించవలసివున్నదన్నారు.

ఈబ్రిటిషు పత్రికా సంపాదకులు నెహ్రూను, ఇండో చీనా గురించి మీ అభిప్రాయం ఏమిటో తెలియజెప్పవలసిందిగా ప్రశ్నించారు. ఈప్రశ్నలకు సమాధానం ఇస్తూ తమకు పత్రికల్లో పడుతున్న వార్తల కన్నా ఆయన్ను గూర్చి ఏమీ తెలియదని, అయినా అమెరికా ఆయనపట్ల దమ్మెత్తిపోసి నిందించడం వ్యవహారిస్తున్నది గనుక, అద్భుత గల్లంతు జరుగుతుందని తాము అనుకోవడంలేదని నెహ్రూ అన్నారు.

జూలై కొరియా యుద్ధఖైదీల వ్యవహారాన్ని తేల్చడానికి సమితిపక్షపాత రాజ్యసంఘంలో ఇండియాకు అంపైర్ స్థానాన్ని ఇచ్చినందువల్ల తమకు అదో ఇదిగా వున్నదని నెహ్రూ ఈ సంద

(3 వ పేజీ చూడుడు)

ఆంధ్రవిశ్వవిద్యాలయం సెనేట్ ఎన్నికలు వాయిదా వేయడానికి ప్రభుత్వ నిరాకరణ

విశాఖపట్టణం, జూన్ 8 ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్‌కు వివిధ నియోజకవర్గాలనుంచి ఆగస్టు-సెప్టెంబరు నెలలలో జరుగవలెనని నిర్ణయించబడిన ఎన్నికలను వాయిదా వెయ్యడానికి మద్రాసు ప్రభుత్వం నిరాకరించినట్లు తెలుస్తున్నది

ఆంధ్రరాష్ట్రం యేర్పడగానే ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్‌కు కొత్తి ఎన్నికలు జరుగవలసిన అవసరమేర్పడగలదనే దృష్టితో ఇప్పుడు ఈ ఎన్నికలు వాయిదా వెయ్యవలసిందిగా ఆంధ్రవిశ్వ విద్యాలయంవారు మద్రాసు ప్రభుత్వానికి చేస్తూవచ్చిన ప్రకటన ఈ సందర్భంలో గమనార్హం. డాక్టర్ సి. ఆర్. రెడ్డి ఉపసంఘం సూచించినట్లు సెనేట్ సభ్యుల స్థానాలను ఇప్పటి పదినుంచి పదిహేనువరకు ఎక్కువచేసి, రాయలసీమ వారికి సెనేట్‌లో అయిదుస్థానాలు ప్రత్యేకించే అవకాశం కలిపించవలసిందిగా కూడా విశ్వవిద్యాలయం అధికారులు రాష్ట్రప్రభుత్వాన్ని కోరివున్నారు.

ఈ సూచనల వలులజరపడానికి వీలుగా జూలైనెలకు పూర్వమే ఆంధ్రవిశ్వవిద్యాలయ చట్టంలోని నిబంధనలను సవరించే విషయంగురించి పరిశీలన జరపగలమని రాష్ట్రప్రభుత్వం విశ్వవిద్యాలయాధికారులకు వాగ్దానం చేసినట్లుకూడా తెలుస్తున్నది

ఆంధ్రవిశ్వ విద్యాలయం సెనేట్‌కు వివిధ నియోజక వర్గములనుంచి జరుగవలసిన ఎన్నికలు మూలాలుగా నే ఆగస్టు-సెప్టెంబరు నెలలలో జరుపుకోవలసి ఆంధ్రవిశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ కె. ఖిగోపాలస్వామిగారు చెప్పారు (స్వ వి)

తిరుపతికి శ్రీ దేశ్‌ముఖ్ రాక

తిరుపతి, జూన్ 8 కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్, శ్రీమతి దుర్గాబాయమ్మగారలు బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో యీనాటి రేణిగుంటకు వచ్చారు. చిత్తూరుజిల్లా కలెక్టరు శ్రీ టి. ప్రభాకరరావు ప్రభృతులు స్టేషన్లో వారికి స్వాగతమిచ్చారు. సుప్రసిద్ధ కాపనపల్లి కాన్సిలర్ సభ్యుడు శ్రీ ఆర్. వాసుదేవరెడ్డి, ఆర్యకరాజ ముదలియార్, సి. అన్నారావు, కాపనపల్లి సభ్యుడు కె. ఆదిశేషులునాయుడు, రేణిగుంట పంచాయతీబోర్డు అధ్యక్షుడు జనాబ్ టి. ఖాదర్ పాషాబాగారలను జిల్లాకలెక్టరు ప్రభాకరరావుగారు, కేంద్ర ఆర్థికమంత్రికి పరిచయం చేశారు. వారందరు శ్రీ దేశ్‌ముఖ్‌కు పూలదండలు సమర్పించి సత్కరించారు. సుమిశాసంస్థేమలాభ సహాయోద్యోగి శ్రీమతి ఎస్. మోహనం శ్రీమతి దుర్గాబాయికి పూలదండ సమర్పించారు.

రేణిగుంట స్టేషన్‌నుంచి శ్రీ దేశ్‌ముఖ్ మోటారుకారులో తిరుమలకొండకు వెళ్ళగా అక్కడి దేవస్థానం అధికారులు అయనను దేవాలయ సంప్రదాయాల ప్రకారం సత్కరించారు. తదనంతరం శ్రీ దేశ్‌ముఖ్ వెంకటేశ్వర స్వామి సర్వించారు అర్చకులు ఆయా విషయాలను హిందీ, తెలుగు భాషలలో వారికి వివరించిచెప్పారు తదుపరి కేంద్ర ఆర్థికమంత్రి ట్రావెలర్సు బంగళాకువెళ్ళి విశ్రమించారు. (స్వ వి.)

బ్రిటన్ - ఈజిప్టు తగాదా పరిష్కారానికి ప్రయత్నం

నెహ్రూ-మహమ్మద్ అలీ మధ్యవర్తిత్వం: పాక్ ప్రధాని ప్రకటన

లండన్, జూన్ 8 సూయజ్ కాలవ ప్రాంతం విషయమై బ్రిటన్ ఈజిప్టుల తగాదా పరిష్కార నిమిత్తం తాము, భారత ప్రధాని నెహ్రూ తమ తమ బలుకుబడిని ఉపయోగించిచూస్తారని పాక్ ప్రధాని మహమ్మదల్లీ ఇవ్వాళ ఇక్కడి అన్నారు

వీరిరువురూ ఈ మూసమధ్యంలో విడివిడిగా కైరో వెడతారు.

బ్రిటన్ ఈజిప్టుల తగాదా విషయమై ప్రధానుల సమావేశంలో భేదాభిప్రాయాలు నిల్లడి అయాయనీ, ఈ సమావేశ ఫలితంగా ఆ ఉభయ దేశాలకూ ఒడంబడిక కుదిరే అవకాశం వున్నదనీ తమైనదని చెప్పడానికి వీలులేదనీ అయితే పరిష్కారం జరుగుతుందనే ఆశ మాత్రం కలిగిందనీ మహమ్మదల్లీ అన్నారు తమ దేశంలో తమకు సర్వాధికారాలూ వుండాలన్న ఈజిప్టు కోరికయెడల పాకిస్తానుకు సహజంగా సానుభూతి వుంటుందనీ, అయితే ఈ కోరికనూ, ఆ ప్రాంతి ప్రాదేశిక ప్రాధాన్యతనూ సమన్వయం చేయడమెల్లగో మాడాలనీ అయనన్నారు.

మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థలు గానీ, మరే ప్రాంతీయ ఒడంబడికలో గానీ చేరవలసిందిగా తమను ఎవరూ కోరలేదన్నారు. భారతదేశ పరిస్థితిని బట్టి పాకిస్తానుకు మధ్యప్రాచ్యం ఆగ్నేయాసియాలు రెండింటి భద్రత విషయంలోనూ పాకిస్తానుకు ఆసక్తి వున్నదనీ, సు. ప్రా. రా. వ్యవస్థలో చేరవలసిందని ఆహ్వానమస్తే దాని నుంచి చెడ్డలను బట్టే నిర్ణయిస్తారనీ అన్నారు.

పాకిస్తానులో స్థావరాలు కావాలని అమెరికా కోరలేదనికూడా మహమ్మదల్లీ అన్నారు. పాకిస్తాన్ మతాధార రాజ్యంకాదని మరొక ప్రశ్నకు సమాధానమిచ్చి, ఆహారదాను రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించవలసి వున్నదన్నారు.

దక్షిణాఫ్రికా జాతి వివక్షణ విధానాల గురించి ఆదేశప్రధానితో తాము సంప్రతించలేదని చెప్పి, సింహళ ప్రధాని సేనానాయకే పెషావరులో కరాచీ వస్తారన్నారు.

ఈజిప్టు ధోరణి

కైరో, జూన్ 8: ఈజిప్టు ప్రధాని జనరల్ నజీబ్ సూయజ్ ప్రాంతం గురించి సంప్రతింపులు తిరిగి సాగించే విషయమై ఏమిచెప్పడానికి నిరాకరించారు ఫలాలప్పుడు ప్రారంభిమవుతా యనుకోవడానికి ఆధారం లేదన్నారు. నిష్పక్షసంఘం రాత్రిఅంతా సుందు అనుసరించవలసిన మార్గాలు గురించి చర్చించింది

ఈజిప్టు జాతీయ సూచనమంత్రి ఫౌద్ జబాల్ ఈ జిప్టు సరిహద్దులను రక్షించుకోవడం కర్తవ్యము, ధర్మము ఈజిప్టుకు వుండాలనేది పరిష్కారానికి ప్రాతిపదిక అయితేనే తాము సంప్రతింపులు తిరిగి కొనసాగించగలమన్నారు.

ఈజిప్టు కామన్వెల్తు ప్రధానుల సమావేశ ఫలితాలతోనూ, చెప్పుడాలతో అగ్రరాజ్యత్రయ బాయుక సమావేశ ఫలితాలతోనూ ఎదురు చూస్తున్నదని 'అల్ అహ్రాం' పత్రిక వాసింది. బ్రిటన్ ఈజిప్టుయెడల తీవ్రతప్పడు విధానాన్ని మార్చుకొంటుం దేమో నన్న ఆశతో నే ఇట్లా ఎదురుచూస్తున్నదనీ, అట్లా కాక పొండి పట్టుదలతో నే వుండేటట్లయితే విధానానికి జాతీయవాదులు కూడా అప్రతిభ వాసింది.

ఇతరదేశాలలో వనమహోత్సవాలు

న్యూఢిల్లీ, జూన్ 8. భారతదేశం ప్రారంభించిన వనమహోత్సవాలను చాలా ఇతరదేశాలు కూడా ఎంతో ఆసక్తితో జరుపుకున్నవని సమితి ఆహార వ్యవసాయ వ్యవస్థ ప్రతినిధి ఫ్రాంకోయిస్ అన్నారు.

ఇదివరలో జరిగిన ఆ. వ్య. వ్యా. సమావేశం భారతప్రతినిధి మాటనుస్తూ, సభ్యదేశాలను ఈ ఉత్సవాలు జరపవలసిందిగా కోరింది. అట్లా జరిపిన దేశాలు ముందుముందుఇంకా భారీగా జరపతలుస్తున్నాయనీ, ఇంకా జరపనివి ఆ సందర్భమైన వివరాలను ఇతర దేశాల నుంచి తెలుసుకొంటున్నవనీ ప్రాంకోయిస్ అటవీ విషయక కేంద్రసంఘ సమావేశంలో తెలిపారు. ఈ ఉత్సవాలకు అంతర్జాతీయ ప్రాధాన్యాన్ని చూపగలిగితే ఈ స్వల్ప అంశమే ప్రపంచ జాతులన్నిటి మధ్య శాంతి సహకారాలకు సోపానం కాగలదన్నారు.

సండికొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణావశ్యకత

సర్ యస్. వి. రామమూర్తిగారితో హైదరాబాద్ ఇంజనీరు శ్రీ పాపయ్యగారి చర్చలు

హైదరాబాదు, జూన్ 8 ప్లానింగు కమిషన్ సలహాదారైన యస్ వి రామమూర్తిగారు తుంగభద్రా ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు పి పాపయ్యగారినికూడా తీసుకొని నిన్న సాయంత్రం సండికొండ ప్రాజెక్టు స్థలానికి వెళ్లి పరిశీలించి వచ్చారు ఈ ప్రాజెక్టును సత్వరమే తీసుకోవలసిన అవసరాన్ని గురించి చీఫ్ ఇంజనీయరు పాపయ్యగారు రామమూర్తిగారికి నచ్చజెప్పారు

ఈప్రాజెక్టుకు 49 కోట్ల రూ ఖర్చు అవుతుందని అందజా వేయబడింది సండికొండి గ్రామానికి దిగువగా ఒకటిన్నర మైలు దూరంలో, కృష్ణా నదికడ్డంగా 811 అడుగుల ఎత్తయిన కట్ట నిర్మింప తలపెట్టారు. దాని రిజర్వాయరు సామర్థ్యం 97,287 యం. సి. అడుగులు. దీనికింద మునిగిపొయ్యే భూమి నిస్తీర్ణం 18 గ్రామాలమీద 80.2 చదరపు మైళ్లు. దీని నీటి పారుదలతో కొత్తగా పొలం కిందికి రాగలదనుకుంటున్న నికర భూమి సైతం 31,80,000 ఎకరాలు. ఇందులో హైదరాబాదు వైపున 9,87,000 ఎకరాలు మిగిలినవన్నీ మదరాసు రాష్ట్రంలోని కిందికాను తాలూకాలోని ఈప్రాజెక్టు మూలంగా తయారయ్యే విద్యుచ్ఛక్తిని హైదరాబాదు, ఖమ్మం, వేరగొండ మిరియాలగూడెం, విజయవాడలకు కూడా పప్పయిచేయవచ్చు.

భోర్లా కమిటీ నివేదికల మేరకు ఈప్రాజెక్టును గురించిన ప్రాథమిక పరిశీలనలు జరిపే అక్కడుంచు వాటికి పూర్తికావలసి, ప్రణాళిక పొందికగా తీసుకు పొడిగట్టు తున్నదనీ, ప్రాజెక్టుస్థలం కూడ నిశ్చలంగా వున్నదనీ రామమూర్తిగారు విలేకర్లతో చెప్పారు.

భారత-పాకిస్తాన్ సమస్యల పరిష్కారావకాశం

ప్రధానమంత్రి మహమ్మద్ అలీ ఆశాభావం

లండన్, జూన్ 8 భారత పాకిస్తాన్ల తగాదాలు గురించి తాము భారత ప్రధాని నెహ్రూ రెండుసార్లు సమావేశమై మాట్లాడుకొన్నామనీ అయితే ఖండితమైన నిర్ణయాలేమీ జరగలేదనీ, తాము మళ్ళీ కలుసుకోబోతున్నామనీ అప్పుడుకూడా వివరాలేమీ దర్శించలేదనీ పాక్ ప్రధాని మహమ్మదల్లీ అన్నారు.

పత్రికాప్రతినిధులతో ప్రసంగిస్తూ తాము ఉభయులూ వివరమైన చర్చలనిమిత్తం కరాచీలో తిరిగి కలుసుకొంటామని కూడా చెప్పారు. తమ దేశాల తగాదాలు పరిష్కరించుకోవడానికి ఇప్పుడు ఉభయ దేశాలలోనూ కూడా రాజకీయ వాతావరణం అనుకూలంగా వున్నదని తాము తలుస్తున్నామన్నారు తగాదాలు తీరిపోయి పూర్వ స్నేహం ఏర్పడితే ఉభయదేశాలూకూడా రక్షణకై వ్యయంచేస్తున్న మొత్తాలను తగ్గించుకొని అమిగిలిన దానిని అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చునని అభిప్రాయం ఉభయ దేశాల ప్రజలకూ కలిగినదనికూడా తాము నమ్ముతున్నామన్నారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం ధోరణి

పాక్ ప్రధాని అభిప్రాయం

లండన్, జూన్ 8: కామన్వెల్తు ప్రధానుల సమావేశం చాలా స్నేహయోతంగా జరిగిందనీ విభేదాలుండడం సహజమే అయినా, తీవ్రమైన విభేదాలేమీ లేవనీ పాక్ ప్రధాని మహమ్మదల్లీ అన్నారు. సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలు దాదాపు అన్నిటిలో ఏకాభిప్రాయం కుదిరింది. కొన్నిటి విషయంలో భేదాభిప్రాయాలున్నా మొత్తం మీద ఏకీభావం యేర్పడింది. అంతర్జాతీయ సహకారానికి కామన్వెల్తు అద్వితీయమైన నిదర్శనం. అందులోని సభ్యులందరికీ అంతరంగిక, విదేశీ విధానాలలో స్వాతంత్ర్యం వుండడమే కామన్వెల్తు కున్న బలం అని ఆయన అన్నారు.

బళ్లారి జైలునుంచి ఖైదీల పరారీ

బళ్ళారి, జూన్ 8: న్యాయాధికారుల విచారణలో ఉన్న 6 గురు కేరళులు, శనివారంరాత్రి స్థానిక సబ్‌జైలు నుండి తప్పించుకొని పారిపోయినట్టు, పోలీసు అధికారి వర్గాలద్వారా తెలిసినది. జైలుగదికి కిటికీకడ్డీలు వేసి వేయ బడినవట. పరారీయైన ఖైదీలు ఇంకా పట్టుబడలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సమితిలో చైనా సభ్యత్వం

కామన్వెల్తు ప్రధానులు సుముఖత

లండన్, జూన్ 8: కొరియాలో యుద్ధ విరమణానంతరం చైనాకు సమితిలో ప్రవేశ మివ్వాలనేదానికి కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో అత్యధిక సంఖ్యాకులు సుముఖులం దూరనని పాకిస్తాన్ ప్రధాని మహమ్మదల్లీ తెలిపినారు.

అయితే ఈ విషయమై వారేమీ నిర్ణయం చేయలేదనీ, అధిక సంఖ్యాకులు ఒక నిర్ణయం చేసినా కామన్వెల్తు సభ్యులు దానికి కట్టుబడివుండి తీరవలసిందేనని, కనుక చైనాకు సమితిలో ప్రవేశ మివ్వాలన్న ప్రతిపాదనను కామన్వెల్తు సభ్యులంతా బలపరచేదీ లేదీ తాము చెప్పజాలరనికూడా మహమ్మదల్లీ అన్నారు పాకిస్తాన్ ఎప్పుడూ కూడా ప్రవేశ మివ్వడానికి సుముఖంగానే వున్నదన్నారు.

కొరియాలో యుద్ధ విరమణానంతరం జరిగిన రాజకీయ సమావేశంలో చైనా పాల్గొనాలనిమాత్రం ప్రధానులు సర్వసామాన్యంగా అభిప్రాయ పడ్డారట.

ఆస్ట్రేలియా, న్యూజీలాండు దేశాల విముఖత

బర్మా, మలయా, ఇండోనేషియాల పరిస్థితులకు ఆందోళనను ఆయన వెల్లడించారు. పాకిస్తాన్ మధ్యప్రాచ్యంలో భాగమనీ, ప్రపంచశాంతికి ఆ ప్రాంతం తనమద్దతిరక్షణ అవసరమనీ అయన అన్నారు.

కామన్వెల్తు ప్రధానుల్లో అధిక సంఖ్యాకులు కమ్యూనిస్టుచైనాతో సభ్యత్వానికి అభిముఖంగా ఉన్నదని పాక్ ప్రధాని చేసిన ప్రకటనమీద లండన్‌లోని ఆస్ట్రేలియన్ వర్గాలు పేరు వ్యాఖ్యానిస్తూ, ఈ విషయమై ఆస్ట్రేలియా, న్యూజీలాండులు అల్పసంఖ్యాక వర్గానికి చెందివున్నవని తెలియకోరాదు.

వివిధ దేశాలమధ్య సుహృద్భావం, సహకారభావం అవసరం

ప్రపంచ విశ్వవిద్యాలయ ప్రతినిధుల సభలో డా॥ జకీర్ హుస్సేన్ ఉద్బోధ

మైసూరు, జూన్ 8: ప్రపంచము శీఘ్రంగా ఏకమవుతున్నది. ప్రపంచములోని వివిధ దేశాలవారు ఒండొరులను అర్థంచేసుకుంటేనేగాని, పరస్పరము సహాయం చేసుకుంటేనేగాని ఉపస్థితమవుతున్నట్లు కనిపిస్తున్న విపత్తును వారించజాలరు" అని అలీఘర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు డా॥ జకీర్ హుస్సేన్ ప్రపంచమందలి వివిధ దేశాలనుంచి వచ్చిన పండితులలోను, విద్యార్థులలోనూ కూడిన సభలో ఉపన్యసిస్తూ ఉద్బోధించారు.

ప్రపంచవిశ్వవిద్యాలయసంస్థ కనడా, భారతదేశాలకు సమీపంగా యేర్పాటు చేసిన ఈ సభకు 20 దేశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు 120 మంది పాల్గొంటున్నారు. ఇక్కడి మహారాజ కళాశాలలో జరుగుతున్న ఈ సభలో ఆరు రోజులు చర్చలు జరుపుతున్నారు.

వివిధ దేశాలవారు ఒకరినొకరు అర్థం చేసుకోడానికి ఒకరినొకరు సహాయం చేసుకోడానికి ఈసభను యేర్పాటు చేయడమైనదని చెప్పుతూ డా॥ జకీర్ హుస్సేన్ ఇలా అన్నారు: "ఈ సమావేశం దూరదేశాల యువకులను, వృద్ధులను, ఆచార్యులను, విద్యార్థులను, పరిపక్వ జ్ఞానవిధులను ఊహాప్రపంచంలో వున్న యువకులను ఆకర్షించింది అన్ని దేశాలవారిమధ్య సహృద్భావం నెలకొల్పడానికి వీరు సమావేశమవుతున్నారు. ఈసభ ఫలప్రదమైనా లేదు, భయము లేని ప్రపంచ

(3-వ పేజీ చూడుడు)

ప్రత్యేక WORLD ప్రకటన

"ప్రపంచము"అను పేరిట తెలుగులోను, 'ఆలగం' అను పేరిట తమిళములోను మేము తీసిన 'ది వరల్డు' అను చిత్రమును గురించి అసంఖ్యాకముగ ఉత్తరములు వచ్చుట మాకు చాల సంతోషము కలిగించినది.

ఈ చిత్రమును తమ థియేటర్లలో ప్రదర్శింప గోరుచును, మేము ప్రత్యేకముగ తయారు చేసిన పంపిన చిన్న పుస్తకమును చాల ప్రశంసించుచును మాకు వ్రాయుటలో వ్రాసిన ఎగ్జిబిటర్లందరికిని మా ధన్యవాదములు.

మా చిత్రము డిస్ట్రిబ్యూషనుకు దిగువ ఏర్పాటుచేసినితిని ప్రకటింపగోరుచున్నాము:

మెస్సర్సు చక్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు, విజయవాడ	ఆంధ్రదేశము, దక్షిణమండలములు, నైజాం స్టేటులకు.
మెస్సర్సు రాజ్‌శ్రీ పిక్చర్సు లిమిటెడ్, 1/155, మౌంట్ రోడ్డు, మద్రాసు.	తమిళనాడు, మలబారులకు.
మెస్సర్సు తల్లం పిక్చర్సు సర్క్యూట్, బెంగుళూరు.	మైసూరు స్టేట్, దక్షిణ కన్నడ, కూర్గులకు.

మా ప్రత్యేక ప్రకటనలను, ప్రత్యేక సంచికలను ఎదురుచూచు చుండవలసినదిగ కోరుచున్నాము. ప్రకటింప వెంటనే మా అభిమానులెల్లరకును మా నమస్కృతులు

సొసైటీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సులిమిటెడ్

38, మౌంట్ రోడ్డు మద్రాసులో బాంధవ్యగా అలంకరించి ప్రేక్షకుల తనిఖీ నిమిత్తం వరకు తెరచి వుంచబడును.

గంటల పంచాంగం

శ్రీ విజయనామ సం॥ విజ వైశాఖ బ॥ చతుర్దశి 1958 మే॥ జూన్ 10 బుధవారం

బ॥ చతుర్దశి తా 9-38 కృత్తిక ప 2-6 తర్వాత లేదు.

బ॥ అమావాస్య జూన్ 11 గురువారం సం॥ అమావాస్య రా 8-25 తో గ॥1-34 వర్జ్యం ఉ 5.44 ల 7-18 వ. వర్జ్యం సా 7.9 ల 8-46 వ.

ఆంధ్రపత్రిక

ఉదయము ప్రచురణకు ముందు సంవత్సరము ఈ పత్రికను ముద్రించుటకు ఈ పత్రికకు కలిగి వా కొనుటకు తనిపేయుటకునికి నరాయణము పరమధర్మపదము కెల్లన్-(మహాభారతము)

శ్రీ విజయనామ సం॥ విజ వైశాఖ బ॥ చతుర్దశి

బుధవారం

కొరియా ఒప్పందం

యుద్ధం ప్రారంభమైన తరువాత మూడు సంవత్సరాలకు, యుద్ధ విరమణ సంప్రతింపులు ప్రారంభమైన తరువాత రెండు సంవత్సరాలకు కొరియా యుద్ధాన్ని పరిసమాప్తం చేయడానికి ప్రతిబంధకంగా వుంటున్న ఖైదీల సమస్య ఇరుపక్షాలకూ తృప్తికరంగా పరిష్కారమైంది. కొద్దిరోజులలోనే యుద్ధ విరమణ ఒప్పందంకూడా కుదరవచ్చు. యుద్ధఖైదీల సమస్యా పరిష్కారానికి సంవత్సరంగా సంప్రతింపులు సాగుతున్నవి. ఎన్నో పథకాలు ప్రతిపాదింపబడినవి. కమ్యూనిస్టు ప్రతినిధులు అన్నింటినీ తిరస్కరించారు. అఖరు ప్రయత్నంగా భారత దేశం తయారుచేసిన పథకాన్ని అమెరికా, బ్రిటన్, ఇతర పశ్చిమ రాజ్యాలు అంగీకరించినా రష్యా, చైనా ఉత్తర కొరియా నిరాకరించడంవల్ల, అరు మాసాల క్రితమే పరిష్కారం కావలసిన ఇ సమస్య ఇప్పటి వరకూ పరిష్కారం కాకుండా వుండిపోయింది.

కొరియా యుద్ధంలో ఇరవై లక్షలమంది సైనికులు హతమైనారు. రాజకీయ దృష్ట్యా చూస్తే కొరియా పరిస్థితి 1950 జూన్ 25 కు పూర్వం ఎలా వుందో ఈ మూడు సంవత్సరాల యుద్ధానంతరం కూడా అలాగే వుంది. దక్షిణ కొరియాకు మాత్రం 38 వ అక్షాంశరేఖకు ఉత్తరంగా కొంత భూభాగం సంక్రమించింది.

యుద్ధం వల్ల ఈ కొరియా సమస్య పరిష్కారం కాదని జ్ఞాలక్షమైంది. అమెరికా అధ్యక్షులకు సెనెటర్ వారు స్పష్టం కావచ్చు. యుద్ధవిరమణ ఒడంబడికకు సమ్మతి ఆమోదించిన, భారత దేశ పథకం ప్రాతిపదికగ గనుక భారత దేశ ప్రతినిధి తటస్థ దేశాల కమిషను అధ్యక్షుడిను అంగీకరించక తప్పదు. పండిట్ నెహ్రూ ఆశించినట్లు కొరియాలో యుద్ధ విరమణ, ఇతరప్రాంతాల సమస్యల పరిష్కారానికి తోడ్పడగలదు. కనుక భారత దేశం కొరియాలో యుద్ధవిరమణను సాధించడానికి శక్తివంచన లేక కృషిచేయగలదు. ప్రారంభంలో భారత ప్రభుత్వ సంకల్పాన్ని, ప్రయత్నాలను అపార్థం చేసుకున్న అగ్రరాజ్యాలు సహితం ఇప్పుడు శాంతి సాధనలో భారత దేశం వహించగల ప్రముఖ భూమికను గుర్తించుట శుభ సూచకం.

అయితే కొరియాలో శాంతి స్థాపనకు భారతప్రభుత్వం ఒక టిన్నర సంవత్సరంగా చేస్తున్న కృషి ఫలప్రదం కావడానికి ఐసెన్‌హోవర్, సైనా విదేశాంగ మంత్రి డా ఎన్ రైల సహకారం ఎంతో సహాయపడింది. ఈ శుభ పరిణామాలకు భారత దేశం గర్వపడ కలిగినా, ఈ విజయం ఆధారంగా ఇతర సమస్యల పరిష్కారానికి పూర్వం వలనే కృషిచేస్తూ వుండగలదు. భారతదేశాంగ విధానాన్ని విమర్శించినవారందరూ కూడా నెహ్రూ తటస్థ విధాన ప్రయోజనాన్ని ఇప్పటికైనా గ్రహించగలరని ఆశిస్తున్నాము.

జాతీయ బాండ్ల విక్రయం

జూన్ 7: కొత్త ప్రభుత్వంవారు జాతీయ ప్రణాళిక అమలు కోసంగా 75 కోట్ల రూ అప్పుగా సమకూర్చుకొనే నిమిత్తం ప్రథమ వత్సరాయం జారీచేసిన 75 కోట్ల జాతీయ బాండులు పూర్తిగా చెల్లు అయి పోయినాయి. ఇవ్వాళ్ల ముఖ్యమంత్రి 12 కోట్లకు ఈ 75 కోట్ల రూ బాండ్లు చెల్లు అయినట్లు ప్రకటించారు. ఇందులో 23 కోట్ల రూ 55 లక్షలు వడ్డీ రూపేణా చెల్లించినట్లు తెలిపారు. కొత్తగా మార్చిడికి అనుకూలమైన తక్కువ వడ్డీ బాండ్లు విడుదల చేయడం జరుగుతుంది.

రాజధాని నిర్మాణం

రాజధాని నిర్ణయమైంది. అక్కడి ప్రభుత్వ కార్యాలయాలకు చోటు చూచుకోవాలి. మంత్రి శంకరరెడ్డిగారు భవన నిర్మాణానికి కావలసినంత ఖాళీస్థలం వుందన్నారు. ఇతర పట్నాల్లో వున్న కార్యాలన్నీ కర్నూలులో వున్నాయన్నారు సంజీవరెడ్డిగారు.

రాజధాని రాజకీయాలు : 2

రాజధాని సమస్య ఇంత త్వరగా కపడానికి కారకులు ఎవరు?

అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురంవరకూ బాదాపు ఇరవై పట్టణాలుండగా ప్రకాశం పంతులు గారు కర్నూలును ఎందుకు వరించారు అన్న ప్రశ్నకు ప్రకాశంగారి కంటే విజయనగరం మహారాజుగారు సరియైన సమాధానం ఇవ్వగలరు. అయితే ఆయన సమాధానం ఇచ్చేస్థితిలో వున్నట్లు కన్పించదు.

దేశంలో వున్న ముఖ్యపట్నాల పేర్లన్నీ బ్రాకెట్ లో వ్రాసి బాటరీ వేయగా కర్నూలు వచ్చిందని అనుకోవడానికి వీల్లేదు. కాశ్మీరు రాజధాని ఏర్పాటుకు ఏ పట్నంలో నీ అవకాశంవుందో క్షుణ్ణంగా పరిశీలించినమీదట అభిప్రాయాలు కర్నూలులో ఆధికంగా వున్నవి కనుక దమ్మిడీ ఖర్చు లేకుండా అక్కడ తాత్కాలిక రాజధానిని ఏర్పాటు చేసుకోవచ్చునని తీర్మానానికి వాయకులు లేరు.

ముంత్రిపదవిని చేపట్ట శ్రీ విశ్వనాథం, కోటిరెడ్డిగార్లు గాని, రాజధానినిర్ణయ ప్రజాపోకడ లిక్షు-కృషికార్ లోక్ పార్టీ వాయకులు గాని, కర్నూలు అర్హతలను, అక్కడగల సౌకర్యాలను వివరించలేదు. ఈజాతీ పరకూ ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి అక్కడగల భవన సౌకర్యాలేమో ఎవ్వరూ చెప్పలేదు.

రాజధానిగా నిర్ణయించిన తరువాత, కర్నూలు పోలేదు. అక్కడ ఏఇంట్లో ఏ కార్యాలయం ఏర్పాటు చేయవచ్చునో విచారించలేదు. ప్రభుత్వ సిబ్బందికి కల గృహవసతిని పరిశీలించలేదు. నిర్ణయం చేసిన తరువాతే అయినా, వాయకులు తమ నిర్ణయాన్ని సమర్థించుకోవడానికి ఇంతివరకూ ప్రయత్నించలేదు. కార్యరీతితో నిర్ణయం చేసినవారు అనుసరించవలసిన విధానం ఇదిగాదు.

అసలు రాజధాని సమస్య యింత రభస కావడానికి కారకులు ఎవరు? అఖరు నిమిషంవరకూ రాగద్వేషాలు లేకుండావున్న సంజీవరెడ్డిగారా? లేక అందరికంటే ముందు తిరుపతి ఆంధ్ర రాజధాని కావాలని ప్రకటించిన కృషికార్ లోక్ పార్టీవారా?

సంగాగారి తిరుపతి వ్యామోహం తగాటకిగాదు. 1949-50 సంవత్సరంలో రాష్ట్రం వచ్చేస్తోందేమో అని అంతా "ధియపడుతున్న" రోజుల్లో బళ్ళారినుంచి వీరోక ప్రకటనచేశారు తిరుపతి రాజధాని కావాలంటూ, తర్వాత రెండు రోజులకే తాము అలా అనలేదన్నారు.

అయితా అప్పట్నుంచి వారు తిరుపతిమీదనే ఎక్కువ మక్కువ చూపుతూవచ్చారు. శ్రీకాకుళం ఒడంబడికను గౌరవించటమే వారికీ వారిపార్టీవారికీ ముఖ్యమైతే వారు ప్రత్యేకించి తిరుపతిని పేర్కొనవలసినఅవసరంఏముంది? రాజధాని కాయలసీమలో వుండాలని తీర్మానించవచ్చును. లేదా, రాజధాని కావాలో హైకోర్టు కావాలో నిర్ణయించుకునే అధికారం కాయలసీమ వారికివ్వాలని ఇతర పార్టీలను హెచ్చరిస్తూ తీర్మానంచేయవచ్చును.

సంగాగారుగాని, వారి పార్టీవారు గాని అలాచేయలేదు. కాయలసీమలో రాజధానిని ఏర్పాటుచేయాలన్న పేరున సంపాదించుకోదలచి, ముందు కెళకలు కూడా అలోచించక తీర్మానంచేశారు. అయితే రాజధాని కాయలసీమలో వుంటే వారు తృప్తిపడరు. అది తిరుపతిలోనే వుండాలి. అది ఎక్కడ వుండాలో నిర్ణయించే హక్కు, అధికారం అందరికీ వుందనే విషయాన్ని సంగాగారు ఎన్నడూ అంగీకరించరు. పార్టీ వాయకత్వం శ్రీకాకుళంజిల్లా కిచ్చినందున రాజధానిని చిత్తూరుజిల్లా కివ్వాలని వారు నిశ్చయించుకున్నట్లు కన్పిస్తుంది. వారి ప్రేమాభిమానాలను [illegible] కాదు.

సంజీవరెడ్డిగారు తమ వాయకత్వాన్ని త్యజించడానికి సిద్ధపడివుంటే కర్నూలు రాజధాని అయ్యేది కాదు. విశాఖపట్నంగాని, విజయవాడ గుంటూరుగాని మన తాత్కాలిక రాజధాని అయివుండేది.

అలాగే ప్రకాశం పంతులుగారూ నుండు నిశాఖపట్నం కావాలని పట్టు పట్టారు. ఇది ప్రజా పోకడకిస్తు పార్టీ ఎత్తుగడకు ప్రకాశంగారు కర్నూలుకు తోడుపెట్టడం, అతిక్రమాన్ని నిశ్శబ్దాన్ని ప్రతిపాదించడం జరిగింది. కాంగ్రెసుకు ఇంత ప్రధానమైన నిర్ణయం చేయడంలో పూర్తా పేరూ లేకుండా పోయింది.

కాస్తవంగా తుదిప్రధాన నిర్ణయంలో కాంగ్రెసు పార్టీగాని, కాంగ్రెసు వాయకులుగాని చెసింది ఏముంది? ప్రజాపోకడకిస్తు కృషికార్ లోక్ పార్టీల పొందుకు కర్నూలు చేయడం మించి కాంగ్రెసు పార్టీ చేసింది ఏమిటి? కాంగ్రెసు వాయకులు ముందేర్పాటు చేయవలసిన మంత్రివర్గం దృష్ట్యా ఈ సమస్యను పరిశీలించారేగాని, పార్టీ దృష్ట్యా, దేశశ్రేయస్సుదృష్ట్యా ఈ సమస్యను పరిశీలించలేదు. ఇంత రభస అవుతుంటే ఏమవుతుందో చూద్దామని ఉపేక్షించి, ఈ రభస కాస్తా, ఫలితం...!

రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ప్రాతినిధ్యము

అవసరమని శ్రీ కె రామమూర్తి

బెంగుళూరు, జూన్ 8: కౌన్సిల్ ఆఫ్ స్టేట్సులో కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ప్రాతినిధ్యం వుండాలని ఇదివరలో తాను కోరిన కోర్కెను ఆ ఉద్యోగులసంఘ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ కె. రామమూర్తిగారు ఈ వేళ పునరుద్ఘాటించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు వారి కుటుంబాలతోసహా భారత జనాభాలో 100 కి 4 వంతులుగా వున్నారు. పార్లమెంటులో ప్రాతినిధ్యం లేక పోతే వేతనాలుగా వారు తంతార్థమైన జీవితమును నెరపజాలరు. క్రమశిక్షణకు ప్రజాసహకారంకూడా అవసరమైనప్పుడు యీ ఉద్యోగులకు లేకుండా పోతుంది. కనుక వారికి పార్లమెంటులో ప్రాతినిధ్యం మరింత అవసరము, అని కొచ్చిన్ ప్రాంతంలో కేంద్రప్రభుత్వ ఉద్యోగులయిన యూనియన్ల సంయుక్త సంఘాన్ని ప్రారంభిస్తూ రామమూర్తిగారు అన్నారు.

తమ ఉద్యోగపరిస్థితులను సక్రమపరుచుకోడంలో కేంద్ర ప్రభుత్వోద్యోగులు రాష్ట్రీయప్రభుత్వాలక్రింద స్థానికసంస్థలక్రింద, పారిశ్రామిక సంస్థలలో పనిచేస్తున్న తమఉద్యోగులు సహాయమును, పొందుతూతమ పనిభారం తగ్గించాలని రామమూర్తిగారు ఉద్బోధించారు.

ఇప్పుడున్న కేంద్ర కార్మిక ప్రభేదే యూనియన్ సంస్థలు కక్ష్యలు రెండుమూడేండ్లలో పడి ఎడబడకపోతాలుగా కలిసిపోయే అవకాశంవున్నదని రామమూర్తిగారు చెప్పుతూ, ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిస్థితులదృష్ట్యా తమ సంస్థ స్వాతంత్ర్యాన్ని కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిలుపుకోవాలని ఉద్బోధించారు.

ప్రపంచ సమస్యలు

భారత ప్రధాని సమీక్ష

లండన్ పత్రికా సంపాదకులతో పండిట్ నెహ్రూ గోష్ఠి

లండన్, జూన్ 8: బ్రిటన్‌లో ఇండియా హైకమిషనర్ శ్రీ వి. జి. ఖేర్ తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో లండన్ పత్రికల సంపాదకులతో మాట్లాడుతూ, భారత ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ పాశ్చాత్యదేశాల పలుసరాజ్య విధానాలను, తత్వాలను తీవ్రంగా విరసించారు ఈ విధానాలవల్ల ఆఫ్రికాలో ఆసియాలో, మధ్యప్రాచ్య దేశాల్లో ఋజువుగా ప్రారంభిస్తైన జాతీయోద్యమాలన్నీ, బక్రమార్గాల్లో పడిపోగలఉపద్రవం ఒకటి వున్నదని ఆయన హెచ్చరించారు.

బలోపాలో గాని, అమెరికాలో గాని ఆసియా, ఆఫ్రికాలను గురించి తగినంత జ్ఞానం లేకపోవడంవిచార్యం. ఆసియా, ఆఫ్రికా దేశాలకు పోయి, కమ్యూనిస్టులు, కమ్యూనిస్టేతరులు అంటూ ఉపన్యాసాలు మంచి లేలాధిక్రేదు. ఆసియాలో, ఆఫ్రికాలో జాతీయఆర్థిక స్వాతంత్ర్యాలు ముఖ్యవిషయాలు వాటిని గూర్చిగాక తుచ్ఛవిషయాన్ని గూర్చి మాట్లాడితా, అక్కడ చెల్లుబడికాదు. ఎవరు ఏమిమాట్లాడినా, ఆర్థిక దాస్యమంచి, జాతీయ పారతంత్ర్యంనుండి విముక్తి పొందిన కలుగుని మాట్లాడాలి. ఈరెండుశక్తులను గుర్తించి వ్యవహరించాలి, అప్పుడు అద్భుత సర్వం పరిణామ మార్గంలో పడుతుంది. లేకా చెడిపోతుంది అని ఆయన ఖండితంగా తెలియజెప్పారు.

ఆఫ్రికాను తీసుకుంటాం. అద్భుత మహా పాశ్చాత్యరాజ్యాలు జూలుపట్టి పోయిన తమ పాతకాలపు పలుస తత్వాన్ని అనుసరిస్తూ, ఆఫ్రికనులను మూటవిడవనీయకుండా బాధపెడితే, అద్భుత జాతిభేద సమస్యలను అవ్వి పరిష్కారం కావు. ఆఫ్రికాలో చెరిగిపోతున్న తమ జాతిభేదం సంకరమైతే కాకుండా జరిగి ధ్యేయం సమస్తమవుతుంది. నిర్మాణాత్మకమైన మార్గాలలో దాన్ని పద్ధతిపాటు చేసుకోడానికి ప్రయత్నించక పోతే చిన్నరకు ఏమవుతుందో ఎవ్వరూ చెప్పలేం అన్నారు.

ఈజాతిభేద సమస్యలను గురించి కామన్ వెల్త్ ప్రధానుల పథంలో ఏమన్నా ప్రస్తావ వచ్చిందా! అని ఈ సంపాదకులు నెహ్రూను అడిగారు. కామన్ వెల్త్ అన్నది. ఒక అధిరాజ్యం ఏమీకాదు. అందువల్ల ఇట్టి సమస్యలను లెచ్చి అక్కడ తీర్మానాలు పెట్టకోవడం కామన్ వెల్త్ భావానికి అనుకూలమైంది కాదు అని ఆయన సమాధానం ఇచ్చారు.

తిరిగి చలవపరాజ్యాలు, పలవరాజ్యతత్వం మొదలైన అంశాలను గూర్చిన వివరణను తిరి కుండితి నెహ్రూ ఇండోనేషియా వ్యవహారాలను గూర్చి మాట్లాడారు. ఇండోనేషియా ముఖ్యంగా మనం గమనించవలసింది. అద్భుత ఈ పలవరాజ్య విధానాలపట్ల ప్రజ రిల్లుతున్న వ్యతిరేకత కాదు ఎంతటిదా అని అది చూస్తే, అద్భుత ఈ వ్యతిరేకత కోటి ప్రమాణంలో వుంది. పలవరాజ్య విధానాలకు తత్వాలకు విరుద్ధంగా అద్భుత బ్రహ్మాండమైన ఉద్యమం జనులు చేరి వుంది. ఆ ఉద్యమాన్ని జాతు జాతు సంటుబాన్నారా, వీరు ఉపయోగించు సంటుబాన్నారా? అన్నది అసలు ప్రశ్న కాదు. అది వేరే విషయం ఇక నీరు ఆ ఉద్యమాన్ని అణుద్దామని ప్రయత్నం చేస్తారా, అది తప్పకుండా బల్లో పడిపోతుంది అన్నారు.

ఈజిప్టు విషయాన్ని తీసుకుంటే, అద్భుత సర్వం సమాధికారం ఈజిప్టుది అన్న విషయాన్ని జాతి లాభంలేదు. అధికారాన్ని అంతా కుర్చిలితీరాలి. బ్రిటన్ అట్లా కుర్చిస్తున్నదనే నేను అనుకుంటున్నాను. ఆ విషయాన్ని కుర్చిస్తే, తక్కిన విషయాలు జాటి అంతట అవి విడిపోతాయి. ఇప్పుడు బ్రిటన్‌కు, ఈజిప్టుకు అనేక విషయాలను గూర్చి ఎక్కిభాగం కుదిరివుంది అల్ప విషయములు మిగిలి వున్నాయి ఈ అల్ప విషయాలకోసం, తగాదాలు పెంచుకుంటే, దాన్ని ఏ మనాలో జాగు తెలియదు.

అంగ్లో ఈజిప్టియన్ తగాదాలో ఇండియా పాకిస్తాన్‌లు మధ్య వర్తిత్వం వహిస్తాయా? అని అడగ్గా, ఇండియాకు అట్టి ఉద్దేశం ఏమీలేదని నెహ్రూ సమాధానం చెప్పారు.

తుంగభద్రకింద సాగు

మల్లాపురంవద్ద తుంగభద్ర ఆనకట్ట నిర్మాణంలో మొదటి ఘట్టం 1958 జూన్ ఆఖరుకు ముగుస్తుంది. పొడుకు నీటిని 1958 జూలై 10 వ తేదీనుంచి పద్మయ చేయాలని నిర్ణయించ బడింది పొడుకాగల ప్రాంతాల విదర్భాల నీటి పెంపుదలను త్వరలో ప్రకటించబడుతుంది.

సైదాపేట అభివృద్ధి

మద్రాసు, జూన్ 8: మద్రాసు నగర అభివృద్ధిసంఘం సమావేశం, ఆమోదించినపద్ధతిన మద్రాసు ప్రభుత్వం ఉత్తర సైదాపేట పాడుబడ్డ అభివృద్ధి, పథకాన్ని పునరుద్ధరించింది.

కెన్యా ఆఫ్రికన్ యూనియన్‌పై నిషేధం

దక్షిణాఫ్రికా ప్రజానాయకులపై విధి నిషేధాలు

సైలోరీ, జూన్ 8. కెన్యా ప్రభుత్వం కెన్యా ఆఫ్రికన్ యూనియన్‌ను నిషేధించింది. ఈ యూనియన్ లక్షమంది సభ్యులు గల రాజకీయపక్షం మౌమౌ ఉద్యమం బలపడకుండా కట్టడి చేయడం కోసం కెన్యాలో ఇది బయట దీనికి బాధ్యతగా వుంటే వారు.

గవర్నరు కార్యవర్గం ఈ ఉదయం ప్రత్యేక సమావేశంలో సీనల్ కోడు కింద ఈ సంస్థను అక్రమ సంస్థగా నిర్ణయించి నిషేధించినట్లు ప్రభుత్వ ప్రకటనలో వుంది. సంస్థ ఆస్తిపాస్తులన్నిటినీ స్వాధీనం చేసుకోవడానికి ఆఫ్రికన్ కోర్టుల అధికారి మైకేల్ ఇవాన్స్‌ను నియమించారు.

ఆఫ్రికన్లకు గల ఒకేఒక ప్రజాస్వామ్య రాజకీయ సంస్థను ఈ విధంగా నిషేధించడం పంద్ర నిర్వాహకులకు చాలా ఆశ్చర్యం కలిగించింది.

మౌ మౌ డార్టస్వాలకు ఈ సంస్థ మాటుగా పనిచేస్తోందనీ, దీనిని రద్దు చేసేశామనీ ప్రభుత్వం ప్రకటించింది.

నిషేధింపబడానికి ముందు మన్నర గంటలముందు స్పెషల్ బ్రాంచి ఉద్యోగి ఒకడు యూ కె యు కా కార్యాలయానికి వెళ్ళి అక్కడ వున్న పత్రికాముగ్రిసంతేనూ జప్తుచేసారు. తర్వాత కార్యాలయాన్ని కీలు చేసి, సీలుపోలీసు కాపలాపెట్టారు.

తమకు ప్రాతినిధ్యం వహించే సంస్థను మూసివేయడం పట్ల కలవారా జరగవచ్చునని, వి. కె. కా. పక్షనాయకుడు ఆఫ్రికన్లు కలు గవర్నరును కలుసుకోనున్నారని అమెరికా అన్నారు. దీని ప్రకారం ఆఫ్రికను మరో ప్రజాస్వామ్య సంస్థను ఏర్పాటు చేసుకోగల రన్నారు. కాని ప్రభుత్వ ప్రకటనలో ఇది జప్తులుపై మరో మరో సంస్థకూ అనుమతి ఇవ్వబడదని వుంది.

ఈ ఏడాది ప్రారంభంలో జాతీలో 120 మందికి కుయాలను కత్తులుకారు చేసినందుకు 13 మందికి మరణ శిక్ష కాంక్షాలకి కొందిన 18 మందికి మరణశిక్ష విధించారు. మరి 86 మందిని జైలు పెట్టారు.

దక్షిణాఫ్రికా ప్రజానాయకులపై విధి నిషేధాలు

జోహాన్స్‌బర్గ్, జూన్ 8: ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్-దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్‌లకు చెందిన ప్రముఖులందరినైతే కూడా ఒక ఏడాదిపాటు బహిరంగసభలలో పాల్గొనరాదని నిషేధిస్తూ తీర్పులు చేయడమైంది. ఈ నిషేధాజ్ఞలకు ఈసంస్థలకాధులు ఆక్షేపణలు తెలిపారు. వీటిని కంటరేడు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పట్టాభిషేకోత్సవాల బహిష్కారం

బ్రిటిష్‌వారి పట్టాభిషేకోత్సవాలను చేటాల్ భారతీయ కాంగ్రెస్ బహిష్కరించింది. కాని కొందరు భారతీయులు అధికారులు జరిపిన ఉత్సవాలలో పాల్గొన్నారు. దాదాపు ముందు యూరోపియన్లుకూడా ఉత్సవాలకు బహిష్కరించారు. ప్రధాని మహాజన్ లండన్లో ఉత్సవాలకు పోవడం కారణాన్ని, ఆయన పక్షస్థులే వివరించారు. కేవలవిస్తుపార్టీ రిపబ్లికన్ పార్టీ అని దానిపేరుపడు వీటిలో పాల్గొనరాదనీ వారిభావం. ఇందుకు అనుమతిగా ట్రాన్స్‌వాల్‌లో ఒకటి, కేప్‌లో ఒకటి రిపబ్లికన్ సమాజాలు తీర్పుచ్చాయి. ఈ రెండు సమాజాలూకూడా జూన్ 2-వ అనుమతి సభలు జరిపి, దక్షిణాఫ్రికాలో నిరాశ్యంగా రిపబ్లిక్ ఏర్పడాలని కోరాయి.

అవశిష్ట మద్రాసులో తిరుక్కొచ్చి చేరిక

తమిళ అరసుకళగం ప్రాతికూల్యం

సేలం, జూన్ 9: ఆంధ్రరాష్ట్రం ఏర్పడాక అవశిష్ట మద్రాసురాష్ట్రంలో తిరుక్కొచ్చి రాష్ట్రాన్ని చేర్చితే ఉద్యోగ వ్యాపారాలలో తమిళులకు నష్టమని కనుక ఈ ఉద్దేశం మనికిరాదని తమిళ అరసుకళగం సమావేశంలో తీర్మానించారు.

ఈ సభ ఈ సమావేశంలోని అభ్యుదేటలో జరిగింది. చిత్తూరు జిల్లాలోని కొన్నాళ్ళాలమూడా అవశిష్ట రాష్ట్రంలో చేర్చాలనికూడా ఒక తీర్మానం చేశారు.

రాష్ట్రచిహ్నానికు సంతం

మదరాసు, జూన్ 8: ఉత్తర ఆర్కాటు జిల్లా పోర్టు సభ్యుడు శ్రీ పి. యస్. కాలాలీ (కోర్టర్) పందాదార కెంపుపంట జార్జికు ప్రాతినిధ్యం వహించేందుకు గాను రాష్ట్రపందాదార కెంపుపంపు సభ్యుడుగా నియోగించబడ్డాడు-1958 జూన్ 5 వ తేదీనుంచి మూడేళ్ళవరకు.

దేశాభివృద్ధి సాధనకు కృషి

బ్రిటిష్ సంపాదకులకు నెహ్రూ వివరణ

లండన్, జూన్ 8. భారతదేశంలో రైతుజనంతో కూడా పరిచయంఎక్కువైన కొద్దీ, వారంటే కాకుగౌరవం హెచ్చిపోతున్నది. వారివలనే భారతదేశం భవిష్యత్తు సురక్షితం అవుతున్నది. అందువల్లనే వారివల్ల కాకు మన్నన ఎక్కువ అని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ బ్రిటిష్ పత్రికా సంపాదకులతో గోష్ఠి జరుపుతూ వ్యక్తం చేశారు.

ఈ గోష్ఠిలో లండన్ టైమ్స్ సంపాదకుడు సర్ విలియం హేలీ, డెయిలీ మెయిల్ సంపాదకుడు గేమ్ కీల్డు, డెయిలీ టెలిగ్రాఫ్ సంపాదకుడు కాలిన్ కాటీ, డెయిలీ వర్కర్ ఎడిటరు ఎ. ఆర్. కాంబెల్, మాంచెస్టర్ ఎడిటరు పి. పి. స్కాట్‌బర్, రాయిటర్, ఎడిటరు కాల్డ్ కోల్, న్యూస్ క్రానికల్ పత్రిక సంపాదకుడు జాన్‌మాస్టర్ల్, సైంటియల్ టైమ్స్ ఎల్. జి. లాటా, న్యూస్‌వీక్ యుఎస్ అండ్ వేరల్డ్ సంపాదకుడు కింగ్స్ లీ మార్టిన్, స్పెక్టేటర్ ఎడిటరు కాల్డర్ లష్లీన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంలో నెహ్రూ ఇండియాలోని మతవాదులను గురించి, సంవర్గ ప్రజాభిప్రాయం గురించి, భూమి జాతీయీకరణను గురించి, ఇండోనేషియా వ్యవహారాలను గురించి అడుగుతుపోయారు. ఇండియా విదేశాల విధానాన్ని గురించి మాట్లాడుతూ, హృదయం కల్గినటువంటి సర్వజనామోదమైన పనులంటే తటస్థవిధానం అని నెహ్రూ దాన్ని అభివర్ణించారు.

ఇండియాలో జరిగిన పెద్ద పన్నుల్లో మత వాదులు గట్టిచెప్పి తిన్నారని, ఆ అనంతరం విశాలాలోపల గోష్ఠిగోష్ఠం అంటూను, కొందరి మతపరమైన అంటూను, కొందరి ఉద్యమం అంటూను గోల ప్రారంభించారు. ఈ జమ్మూ ఉద్యమం ఈ మతవాదులను కేరళలో అప్రతిష్టపాలు చేసింది. ఆ ఉద్యమంవల్ల ఇండియాకు ఎంత నష్టం కల్గుతున్నదో అని నెహ్రూగారికి తెలియజెప్పారు.

మంచివర్గ ప్రజాభిప్రాయం గురించి మాట్లాడుతూ అనుకున్న దానికంటే మరి కొంత జరుగుతున్నదన్నారు. ఇక భూమిజాతీయీకరణవల్ల పారిశ్రమిక అల్పమే అయినా, కొంత ఎత్తున భూమి సంస్కరణలు అనుకూలమైన జాతావరణం ఏర్పడగలదని తాను భావిస్తున్నట్లు నెహ్రూగారు వ్యక్తపరచారు.

ఇండో పాకిస్తాన్ సమస్యల ప్రస్తావన తెచ్చి తాను, పాకిస్తాన్ ప్రధాని ఆ సమస్యలను గూర్చి కొన్ని సమావేశాలు జరిపామని, అట్టి సమావేశాలకు ఇంకా ఎన్నో జరుగుతాయని నెహ్రూగారు సూచించారు. ఇక్కడ జరిగిన సమావేశాలు ప్రాథమికమైనట్టివి. తేడాలు మాటేలాకు పెట్టి పరిష్కారాలు మైత్రిపూర్వకంగా జరుగుతాయనుకున్నారు.

ఈ సమావేశాలలో కశ్మీరు సమస్య దగ్గిన విశేషం ఏమిటంటే, ఇది అతి వరకు కాస్త సమస్యలేమైనట్టేనని, పరిష్కారాలు మైత్రిపూర్వకంగా జరిగాయి. నిజంచెప్పాలంటే ఇలా సమస్యలు అతి జటిలమైన సమస్యలు. అయితే వీటిని పరిష్కరించుకోడానికి సమయం అనుకూలించేదాకా వాటిని అలా అలా వదలివేయడం అనేది ఆ విధంగా ఆ సమస్యలు పరిష్కారం కాకుండా వుంటాయి. ఇప్పుడు కన్పిస్తున్న వైఖరి కాగా వుందిగాబట్టి, ఈ సమస్యలను పరిష్కరించుకునే ప్రయత్నం ఫలవంతం అవుతుందనే నేను ఆశిస్తున్నాను అని నెహ్రూగారికి తెలియజెప్పారు.

అమెరికా ప్రాతికూల్యం

న్యూయార్క్, జూన్ 8: కొరియాలో యుద్ధ విరమణానంతరం వైదేశాల మధ్యలో ప్రదేశించకుండా చేయటానికి అమెరికా 'నేవీ పటలిం' దంతా చేస్తుందని సమితిలో అమెరికా ప్రతినిధి లాడ్జి అన్నారు.

సమితిలో జాతీయవైదేశాన్ని కమ్యూనిస్టు వైదేశ కిచ్చాలని సోవియట్ రష్యా చేస్తున్న ప్రయత్నాలను భగ్నపరిచేందుకు తాను అవలంబించే మార్గాలనుగురించి అమెరికా ప్రతినిధి జయటికి చెప్పడం ఇదే మొదటిసారి.

వైదేశ సమితిలోకి రావడం ఏ విధంగా నిరోధిస్తారని పత్రికలవారు లాడ్జిని అడిగారు. అవసరమైతే వీటోను ఉపయోగిస్తారా అనగా 'ఏది అవసరమైతే అదల్లా చేస్తాము' అని అయన జవాబుచెప్పారు. మీరాజాన్ని బ్రిటన్ బలపరుస్తుందా అని అడిగగా 'మాకు ఆశ్చర్యం కలిగేటటువంటి సహాయం, సద్దతు మాకు కల్గుతాయి' అన్నారు. సాధారణ పథకాలు కమ్యూనిస్టులు కాడోపేడో తేల్చుకోవాలని తూగోటటయితే ఫలితం కాగల విషయం పరిచి తీరుతుందన్నారు.

ప్రపంచంలో ఒంటరి ప్రజాస్వామికగలిగిన ఒక్క రష్యాయేనని, అక్కడ పట్టిచారికి వుండడమే అందుకు కారణమని అన్నారు.

కొరియా యుద్ధ ఖైదీల మార్పిడిపై ఒప్పందం

స్వదేశాలకుపోనిఖైదీలకాపుదలకు ఇండియాఅధ్యక్షతటస్థసంఘం

పాన్‌ముంజాన్, జూన్ 8: కొరియా యుద్ధఖైదీల మార్పిడిపై ఉభయపక్షాలూ నేడు ఒప్పందం కుదరించింది. యుద్ధవిరమణ ఒప్పందం కుదరటానికి మిగిలివున్న ఈ ప్రధానాటంకం మీద కుదిరిన ఒప్పందంపై మిత్రప్రతినిధివర్గ నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ హారిజన్, కమ్యూనిస్టు ప్రతినిధివర్గ నాయకుడు జనరల్ నామ్ ఇర్ నేడు పాన్‌ముంజాన్‌లో సంతకాలు చేశారు.

మధ్యాహ్నం 3 గంటలకు (భారతయాత్రము) ఒప్పందంపై సంతకాలు జరిగినవి. ఇంక యుద్ధవిరమణ ఒప్పందానికి కొన్ని అమలుపరచవలసిన చిక్కులే ఉన్నవనీ, యుద్ధ విరమణ హద్దును నిర్ణయించటం కూడా అందులో ఒకటనీ మిత్రకార్యాలయ ప్రతినిధి లెఫ్టినెంట్ కర్నల్ హెర్ తెలియజేశారు. ప్రతినిధులు సమావేశ మయినప్పుడు యుద్ధరంగం దాదాపు అంతటా కాంతిగా ఉన్నది.

ఒప్పందం వివరాలు

ఒప్పందంలో ముఖ్యాంశాలు ఈ విధంగా ఉన్నవి:

(1) యుద్ధరంగంలో ఉత్తరకొరియా సైన్యమూ, చైనీయులూ నేడాను పాటించలేదు. రాజకీయ సమావేశానంతరం మిగిలివుండే ఖైదీలు తటస్థదేశాలకు వెళ్ళదలచుకుంటే వారిని తటస్థదేశాలు కమిషన్‌తో పంపుతుంది. మిగిలిన వారు కొరియాలోనే ఉండేటట్లు కనిపిస్తున్నది.

(1) యుద్ధవిరమణ ఒప్పందం అమలుజరిగిన 2 నెలల్లో స్వదేశాలకు పోదలచిన ఖైదీలందరినీ అప్పుడు చెప్పకుండా ఎవరివారికి అప్పగించాలి. దీనికి ముందుగా ఉభయపక్షాలు తమ దగ్గరి ఖైదీల వివరాలను ఒకరి కొకరికి తెలుపుకోవాలి.

(2) స్వదేశాలకు వెళ్లగోరేవారందరికీ అదిసాధ్యపడేటట్లు చూసే నిమిత్తం స్వీడన్, స్విట్జర్లాండ్, చెకోస్లావేకియా పోలెండ్ ఇండియాలతో ఒక తటస్థ కమిషన్ యేర్పడి, ఒకటవ అంశంలో చెప్పగా మిగిలిన ఖైదీల కాపుదలకు బాధ్యత తమ, కొరియాలో, స్వీకరించాలి. ఈ కమిషన్ కార్యాలయం పాన్‌ముంజాన్ సమీపంలో తటస్థప్రాంతంలో ఉంటుంది. వివిధ ప్రాంతాలలోనూ ఖైదీల కాపుదలకు పైరీజీలా ప్రతినిధులలోను అనుబంధ సంఘాలను ఈ కమిషన్ ఏర్పాటుచేస్తుంది. ఈ సంఘాల కార్యకలాపాలను ఉభయపక్షాల ప్రతినిధులు కనిపెట్టి ఉండవచ్చును.

(3) కాపుదల మొదలైన పనులన్నిటికీ కావలసిన సిబ్బంది ఇండియాకు చెందినదే అయిఉండాలి.

(3) ఖైదీలను బలవంతంగా స్వదేశాలకు పంపించే ప్రయత్నం జరగకూడదు. యుద్ధవిరమణ ఒప్పందం జరిగిన 60 రోజులకల్లా మిగిలిన ఖైదీలందరినీ ఈ కమిషన్‌కు అప్పగించవలసినదే.

(4) కొరియాలో అక్కడక్కడ ఖైదీలపై తటస్థ కమిషన్ కాపుదల చేస్తున్నప్పుడు, ఆ కాపుదల ప్రాంతాల చుట్టు పక్కలలాంతి భద్రతల రక్షణబాధ్యత ఆయాపక్షాలకే చెందిఉంటుంది.

(5) ఈ కాపుదల సహాయంలో ఉభయపక్షాల ప్రతినిధులు వెయ్యిమంది ఖైదీలకు 7 చొరికి మించకుండా వచ్చి ఖైదీలకు వచ్చి చెప్ప ప్రయత్నించవచ్చును. ఈసమయంలో తటస్థరాజ్యాల ప్రతినిధులు కూడా ఉంటారు. స్వదేశాలకు వెళ్లగోరే ఖయిదీలు కమిషన్ ప్రతినిధులకు దరఖాస్తులు అందించవచ్చు.

(6) కమిషన్ కాపుదల కేంద్రప్రయత్నాలు 90 రోజులపాటు జరిగిన తరవాత మిగిలిన ఖయిదీల భవిష్యత్తు రాజకీయ సమావేశానికి ఉదహరించబడ్తుంది. ఇది 30 రోజుల్లో నిర్ణయింపక ప్రయత్నిస్తుంది. అప్పటికి మిగిలిన ఖయిదీలు తటస్థదేశాలకు వెళ్ళగోరితే తటస్థకమిషన్, భారత రెడ్‌క్రాస్ సంఘం 30 రోజులవరకూ తోడ్పడతవి. ఆ తరవాత కమిషన్ రద్దవుతుంది. ఇంకా మిగిలిన ఖైదీలు స్వదేశాలకు వెళ్లదలిస్తే ఆయా ప్రాంతాల అధికారులు వారికి అవకాశాలు కలగజేయాలి.

బెసెన్ హోవర్‌తో రీ సమావేశం

సియోల్‌లో దక్షిణ కొరియా మంత్రివర్గం నేడు సమావేశమై యుద్ధం కొనసాగించి కొరియాను ఏకం చేయాలని తీర్మానించింది. చైనా కమ్యూనిస్టులు కొరియా (ఉ. ది. కొరియాలు)లో ఎక్కడున్నా సంధి అవాంధ్యమని సింగ్మన్ రీ ప్రకటించారు. ఈ సమస్యను పరిష్కరించటానికి సింగ్మన్ రీ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌ను కలుసుకోవాలనికూడా దక్షిణ కొరియా మంత్రివర్గం తీర్మానించింది.

3 సం॥ల పోరాటం

కొరియాయుద్ధం 1950 జూన్ 25వ తేదీన ప్రారంభమయింది. అమెరికన్ సేనలు ఖాళీచేసిన ఏడాదికి ఇది జరిగింది. ఉత్తర కొరియా సేనలను నిలవరించటానికి అమెరికా సేనలు ఉరికించింది. ఈ సేనలు 38వ అక్షాంశరేఖ వాటి మంచూరియా హద్దులకు వెళ్లిటంతో చైనా సేనలు జోక్యం కలిగించుకుని అంతర్జాతీయ కలహమయింది. ఉభయపక్షాలు సమానంగా నిలిచిన తరవాతి పోరియట్ ప్రతినిధి మాలిక్ మొదలైనవారి సూచనల ననుసరించి 1951 జూలై 10 నుంచీ సంప్రదింపులు ప్రారంభమైనవి.

యుద్ధఖైదీల మార్పిడి ప్రధానాటంకంగా చాలాకాలంనుంచీ ఉండి, చివరకు ఈ విధంగా తొలగిపోయింది. ఒప్పందం సెరవేరటానికి కమ్యూనిస్టులు ఇచ్చిన ఈ కింది సౌకర్యాలు ముఖ్యకారణమని చెప్పవలసి ఉన్నది.

(1) ఖైదీల సేవల ఉపసంహరణను గురించి యుద్ధ విరమణ సంప్రదింపుల్లో చర్చించాలన్న కరతును వదులుకోటం (1951 జూలై).

(2) యుద్ధ విరమణహద్దు 38వ అక్షాంశాన్ని బట్టి కాకుండా, యుద్ధరంగ రేఖనుబట్టి ఉండాలని అంగీకరించటం (1951 అక్టోబర్).

(3) యుద్ధ విరమణానంతరం ప్రధాన రహదార్లను, రేవులను - సైనిక సామగ్రి రాకుండా - పరిశీలించటానికి అంగీకరించటం (1951 డిసెంబర్); తటస్థ రేవుల సంఖ్యను అయిదింటి నరకు పెంచటం (1953 మార్చి); తటస్థరాజ్య పరిశీలక సంఘంలో రష్యా ఉండాలన్న కరతును వదులుకోవటం; ఖైదీల తిప్పటి సరిగా స్వదేశాలకు రావాలన్న కరతును వదిలి పెట్టటం.

ద.కొరియాలో అమెరికన్ వ్యతిరేకప్రదర్శనలు

సియోల్, జూన్ 9: నేడు పాన్‌ముంజాన్‌లో కమ్యూనిస్టు మిత్రప్రతినిధులు 12 నిమిషాలపాటు సమావేశమై, రేపటికి వాయిదా వేశారు. ఇదే సమయంలో సియోల్‌లో నేడు మిత్రప్రతినిధుల ప్రదర్శనలు ప్రారంభమయినవి.

యుద్ధవిలేఖకులు, మిత్రప్రతినిధుల కార్యాలయాలవద్ద, యుద్ధవిరమణ ఒప్పందానికి విరుద్ధంగా ఈ ప్రదర్శనలు జరుగుతున్నవి. అమెరికన్ మిలిటరీకార్లను నడుపుతున్నందుకు ఇద్దరు అమెరికన్లను వెనకటి ప్రభుత్వధినేత ఎదుట ప్రదర్శనలు కొట్టటంజరిగింది. మిత్రసంస్థల్నిటికీ సైనిక కాపలా ఏర్పాటుచేయబడ్డది.

అమెరికాలో దక్షిణ కొరియా రాయబారి డా॥ యూచాన్‌యంగ్ నేడు వెనక్కు పిలిపించబడ్డారు.

యుద్ధవిరమణహద్దులను సవరించటానికి ఉభయపక్షాలు ఒప్పకున్నవనీ, ఒప్పందంజరిగి యుద్ధవిరమణ జరుగుతుందనీ పెకింగ్ రేడియో నిన్న ప్రకటించింది.

అమెరికన్ సెనేట్ సభ్యుడు నోలాండ్ పరిస్థితులను పట్టి యుద్ధ విరమణకు ఒప్పకోవలసినది దక్షిణ కొరియాకు విజ్ఞప్తి చేశారు.

కొరియా పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని కెనడా విదేశాంగమంత్రి పియర్సన్, సమితి అధ్యక్షుడు నిన్న ఒక ప్రకటనలో అభిప్రాయం వెల్లడించారు. యుద్ధ విరమణ పూర్తికాగానే సమితి సమావేశాన్ని ఏర్పాటుచేస్తానని ఆయన తెలియజేశారు.

ఆంధ్రలో కాంగ్రెస్ ప్ర. సో. పా. ల సహకారం

ప్రత్యేక పరిస్థితులలో ఏర్పాటైందని కృపలానీ

నాగపూర్, జూన్ 9: కాంగ్రెస్ ప్రజా సోషలిస్టుపార్టీ మిత్రత్వం ప్రభుత్వాల ప్రవర్తికలేదనీ, మొదట ఈ ప్రతిపాదన చేసిన నెహ్రూ దరిమిలాను దానిని ఉపసంహరించు కొన్నారనీ ఆచార్య కృపలానీ అన్నారు.

ఆంధ్రలో కాంగ్రెస్ ప్రజాసోషలిస్టు పార్టీలు చేసుకున్న ఏర్పాటుకు యూనైటెడ్ డెమొక్రాట్స్ ఎట్టి ప్రమేయ లేదనీ, ఆంధ్రలోని పరిస్థితులనుబట్టి ప్రత్యేక పంథా తొక్కవలసివచ్చిందనీ, నూతన రాష్ట్రాన్ని సుస్థిరంచేసేందుకు పార్టీలు కలిసికట్టుగా పనిచేయాలని ప్రజలు కోరారనీ కృపలానీఅన్నారు.

నగరంలో నేటి ఎండవేడిమి

మదరాసు, జూన్ 9:

సుంకంబొక్కలంలో	
అత్యధికోష్ణం	107.0
అల్పోష్ణం	87.4
మీనంబొక్కలంలో	
అత్యధికోష్ణం	106.7
అల్పోష్ణం	87.8

'కాశ్మీర్ సమస్యముందు పరిష్కారం కావాలి'

జవ్రుల్లాఖాన్ అభిప్రాయం

లాహోర్, జూన్ 8: కాశ్మీర్ సమస్య పరిష్కారం అయితేకాని భారత పాకిస్తాన్లు పరస్పర భద్రతా ఒడంబడిక చేసుకోవడం కూడదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి జఫ్రుల్లా ఖాన్ అన్నారు.

'బాల్టిమోర్ సన్' పత్రిక కరాచీ విలేకరితో మాట్లాడుతూ కాశ్మీర్ ఎప్పుడైతే అయినా భగ్గుమనే స్థితిలో వుంది. దక్షిణాన జమ్ములో ప్రజాపరిషత్ ఆందోళన, ఉత్తరాన టిబెట్‌లో కమ్యూనిజం వున్నాయి. పరిస్థితి చాలా దెబ్బగావుంది అని ఆయన అన్నారు. సింధునదీ జలాలను అరికట్టి భారతదేశం పాకిస్తాన్‌ను ఎండగడుతోందనీ, ఈ తరుణం, కాశ్మీర్ సమస్య తేలితే గాని 'పరస్పర భద్రత' గురించి మాట్లాడడానికైనా వీలులేదనీ కూడా ఖాన్ అన్నారు.

తమ విదేశాంగ విధానానికి కొలత్యాలున్నాయనీ, ఒకటి మధ్య ప్రాచ్యంలోని మిగతా ముస్లిం దేశాలతో పన్ని హితసంబంధాలు, సమైక్యత యేర్పరచుకోవడము, వ్యయం నిర్ణయాధికారసూత్రాల అమలులో తొడ్పడడము అని వివరించారు. పాకిస్తాన్ మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థలో చేరకుండా యే నివాబాలూ అడ్డురాలేదన్నారు. అటువంటి వ్యవస్థను యేర్పాటు చేయడం ఈజిప్టు ప్రధానికి ఇష్టమేనని అయనంటే తమకంతో గౌరవమని అన్నారు.

కాశ్మీరు ఎసెంబ్లీ

శ్రీనగర్, జూన్ 8: జమ్మూ కాశ్మీర్ ఎసెంబ్లీ సమావేశము వచ్చే అక్టోబరులో జరుగుతుందని తెలుస్తున్నది.

వచ్చే శీతకాలపు సమావేశంలో అనేక అధికార బిల్లులు, అనధికార తీర్మానాలు చర్చకు వస్తవని స్వీకరుగులామ్ మహమ్మద్ పాదిక్ తెలిపారు.

రాజ్యాంగ పరిషత్తు యేర్పరచిన పుపసంఘాలు యింకా తమ నివేదికలను పూర్తి చేయకపోవడంవల్ల యిప్పటికీ రాజ్యాంగపరిషత్తు సమావేశమైయ్యే అవకాశాలేవని రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు గూడా అయిన గులామ్ అహమ్మద్ పాదిక్ అన్నారు.

ఆందోళనను ఆపచేయండి

జనసంఘ నాయకులకు పూనా ప్రముఖుల విజ్ఞప్తి

పూనా, జూన్ 8: జమ్మూ ఉద్యమానికి బత్తాసిగా ప్రారంభించిన ఆందోళనను ఆపుచేయాలని భారతీయ జనసంఘనాయకులను కోరుతూ పూనా ప్రముఖులు పలువురు నేడు విజ్ఞప్తి చేశారు.

విజ్ఞప్తి ఇలా వున్నది: జమ్ములోని దుర్భర స్థితిగతులను ప్రజలదృష్టికి తీసుకుని రాకడమూ కాశ్మీరును పూర్తిగా భారతదేశంలో కలిపి వేయాలని కోరడమూ ఈ ఉద్యమ ఆశయాలు, ఈ ఆశయాలు రెండూ కొంతవరకు సఫలమైనవి. జమ్మూ ప్రజల కోర్కెలపట్ల భారత ప్రజలకు హానుభూతి, శ్రద్ధ యేర్పడినవి. కాశ్మీరు ప్రభుత్వంవారు నూతన రాజ్యాంగ విధానాన్ని తయారు చేస్తున్నారు. జమ్మూ లడకులకు వైజ్ఞానిక స్వాతంత్ర్యం యివ్వ ఆ రాజ్యాంగ విధానం పంకల్పిస్తున్నది. 'జూలై ఒప్పందము' వెంటనే పూర్తిగా అదనంగా పెట్టలనే వాంఛను కాశ్మీరు నేషనల్ కాన్ఫరెన్సువారు శ్రీనగర సమావేశంలో సమర్థించారు.

అంతర్జాతీయ పరిస్థితులు గూడా మారాయి. త్వరలో జరుగనున్న నెహ్రూ - షుహమ్మదాలీ సమావేశం కాశ్మీరు సమస్యకు సంబంధించి వున్నది. పరిస్థితులలో కలిగిన మార్పులను దృష్టిలో వుంచుకొని జనసంఘ నాయకులు ఆందోళనను విరమించి జూలై ఒప్పందాన్ని వెంటనే పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వంవారు షేక్ అబ్దుల్లాను పదవిని చేయడానికి వీలైనవాతావరణం కల్పించాలి. ప్రభుత్వంవారు గూడా అరెస్టయినవారి నందరినీ విడుదల చేసి కాశ్మీరు సమస్యను గౌరవప్రదంగా పరిష్కారం చేయడానికి గాను ఉద్యమనాయకులతో చర్చలు ప్రారంభించాలి."

జనసంఘ ఖైదీలకు వార్డర్లకు సంఘర్షణ

ఉభయపక్షాలకు స్వల్ప గాయాలు

న్యూఢిల్లీ, జూన్ 8: ఢిల్లీ జిల్లాజైలులో జనసంఘ ఖైదీలకున్నూ వార్డర్లకున్నూ ఈవారి ఉదయం జరిగిన సంఘర్షణలో ఉభయపక్షాలలోని వారికి స్వల్పగాయాలు తగిలాయి.

ఈనెల 4వ ఉదయం ఖయిదీలను తెక్కెట్టే సమయమున కొంతమంది జనసంఘ ఖయిదీలు కరువలో నిల్వడానికి నిరాకరించారట. కరాలాలో పడుకున్న వారిలో ఒకణ్ణి వార్డరు చెయిపట్టుకొని కరువులో నిలవాల్సిందిని ఆజ్ఞాపించాడు. చాలా జనసంఘ ఖైదీలువచ్చి అతణ్ణి కరువలోనికి తీసుకునిపోకుండా అటకాయించారు. కొంతమంది వార్డర్లు కొట్టారు. ఆ తరువాత ఖైదీలు ఖాళీచేసిన ఏడాదికి ఇది జరిగింది. ఉత్తర కొరియా సేనలను నిలవరించటానికి అమెరికా సేనలు ఉరికించింది. ఈ సేనలు 38వ అక్షాంశరేఖ వాటి మంచూరియా హద్దులకు వెళ్లిటంతో చైనా సేనలు జోక్యం కలిగించుకుని అంతర్జాతీయ కలహమయింది. ఉభయపక్షాలు సమానంగా నిలిచిన తరవాతి పోరియట్ ప్రతినిధి మాలిక్ మొదలైనవారి సూచనల ననుసరించి 1951 జూలై 10 నుంచీ సంప్రదింపులు ప్రారంభమైనవి.

యుద్ధఖైదీల మార్పిడి ప్రధానాటంకంగా చాలాకాలంనుంచీ ఉండి, చివరకు ఈ విధంగా తొలగిపోయింది. ఒప్పందం సెరవేరటానికి కమ్యూనిస్టులు ఇచ్చిన ఈ కింది సౌకర్యాలు ముఖ్యకారణమని చెప్పవలసి ఉన్నది.

(1) ఖైదీల సేవల ఉపసంహరణను గురించి యుద్ధ విరమణ సంప్రదింపుల్లో చర్చించాలన్న కరతును వదులుకోటం (1951 జూలై).

(2) యుద్ధ విరమణహద్దు 38వ అక్షాంశాన్ని బట్టి కాకుండా, యుద్ధరంగ రేఖనుబట్టి ఉండాలని అంగీకరించటం (1951 అక్టోబర్).

(3) యుద్ధ విరమణానంతరం ప్రధాన రహదార్లను, రేవులను - సైనిక సామగ్రి రాకుండా - పరిశీలించటానికి అంగీకరించటం (1951 డిసెంబర్); తటస్థ రేవుల సంఖ్యను అయిదింటి నరకు పెంచటం (1953 మార్చి); తటస్థరాజ్య పరిశీలక సంఘంలో రష్యా ఉండాలన్న కరతును వదులుకోవటం; ఖైదీల తిప్పటి సరిగా స్వదేశాలకు రావాలన్న కరతును వదిలి పెట్టటం.

ద.కొరియాలో అమెరికన్ వ్యతిరేకప్రదర్శనలు

సియోల్, జూన్ 9: నేడు పాన్‌ముంజాన్‌లో కమ్యూనిస్టు మిత్రప్రతినిధులు 12 నిమిషాలపాటు సమావేశమై, రేపటికి వాయిదా వేశారు. ఇదే సమయంలో సియోల్‌లో నేడు మిత్రప్రతినిధుల ప్రదర్శనలు ప్రారంభమయినవి.

యుద్ధవిలేఖకులు, మిత్రప్రతినిధుల కార్యాలయాలవద్ద, యుద్ధవిరమణ ఒప్పందానికి విరుద్ధంగా ఈ ప్రదర్శనలు జరుగుతున్నవి. అమెరికన్ మిలిటరీకార్లను నడుపుతున్నందుకు ఇద్దరు అమెరికన్లను వెనకటి ప్రభుత్వధినేత ఎదుట ప్రదర్శనలు కొట్టటంజరిగింది. మిత్రసంస్థల్నిటికీ సైనిక కాపలా ఏర్పాటుచేయబడ్డది.

అమెరికాలో దక్షిణ కొరియా రాయబారి డా॥ యూచాన్‌యంగ్ నేడు వెనక్కు పిలిపించబడ్డారు.

యుద్ధవిరమణహద్దులను సవరించటానికి ఉభయపక్షాలు ఒప్పకున్నవనీ, ఒప్పందంజరిగి యుద్ధవిరమణ జరుగుతుందనీ పెకింగ్ రేడియో నిన్న ప్రకటించింది.

అమెరికన్ సెనేట్ సభ్యుడు నోలాండ్ పరిస్థితులను పట్టి యుద్ధ విరమణకు ఒప్పకోవలసినది దక్షిణ కొరియాకు విజ్ఞప్తి చేశారు.

కొరియా పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని కెనడా విదేశాంగమంత్రి పియర్సన్, సమితి అధ్యక్షుడు నిన్న ఒక ప్రకటనలో అభిప్రాయం వెల్లడించారు. యుద్ధ విరమణ పూర్తికాగానే సమితి సమావేశాన్ని ఏర్పాటుచేస్తానని ఆయన తెలియజేశారు.

ఆంధ్రలో కాంగ్రెస్ ప్ర. సో. పా. ల సహకారం

ప్రత్యేక పరిస్థితులలో ఏర్పాటైందని కృపలానీ

నాగపూర్, జూన్ 9: కాంగ్రెస్ ప్రజా సోషలిస్టుపార్టీ మిత్రత్వం ప్రభుత్వాల ప్రవర్తికలేదనీ, మొదట ఈ ప్రతిపాదన చేసిన నెహ్రూ దరిమిలాను దానిని ఉపసంహరించు కొన్నారనీ ఆచార్య కృపలానీ అన్నారు.

ఆంధ్రలో కాంగ్రెస్ ప్రజాసోషలిస్టు పార్టీలు చేసుకున్న ఏర్పాటుకు యూనైటెడ్ డెమొక్రాట్స్ ఎట్టి ప్రమేయ లేదనీ, ఆంధ్రలోని పరిస్థితులనుబట్టి ప్రత్యేక పంథా తొక్కవలసివచ్చిందనీ, నూతన రాష్ట్రాన్ని సుస్థిరంచేసేందుకు పార్టీలు కలిసికట్టుగా పనిచేయాలని ప్రజలు కోరారనీ కృపలానీఅన్నారు.

నగరంలో నేటి ఎండవేడిమి

మదరాసు, జూన్ 9:

సుంకంబొక్కలంలో	
అత్యధికోష్ణం	107.0
అల్పోష్ణం	87.4
మీనంబొక్కలంలో	
అత్యధికోష్ణం	106.7
అల్పోష్ణం	87.8

పోర్చుగల్‌తో ఇండియా తెగతెంపులు?

న్యూఢిల్లీ, జూన్ 8: భారతదేశంలోని పోర్చుగీస్ అధినివేశాల భవిష్యత్తు విషయమై చర్చించటానికి పోర్చుగల్ విరాకరిస్తున్నందుకు విరసనగా భారత ప్రభుత్వం లిస్బన్‌లో ఉన్న తన ప్రతినిధివర్గాన్ని ఉపసంహరించబోతున్నట్లు వేడెక్కడ తెలియవచ్చింది. ఈ విషయమై త్వరలోనే ఒక ప్రకటన జరుగుతుంది. (యు. పి. ఐ.)

బళ్ళారిని ఆంధ్రలో చేర్చేవరకు విశ్రమించము

బహిరంగ సభలో ప్రముఖుల ప్రసంగాలు

బళ్ళారి, జూన్ 7: ప్రజాభిప్రాయ సేకరణం బళ్ళారితాలూకా భవిష్యత్తు సమస్యను పరిశీలించడానికి వీలుగా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం అమలుజరుపవలసిన ఆకుల వెంకటస్వామిగారి అధ్యక్షతన ఇక్కడ జరిగిన బహిరంగసభలో ప్రభుత్వాన్ని అభ్యర్థించుతూ తీర్మానం చేశారు.

శ్రీయుతులు దాసన్, ఖాన్, ఒ. కె. రామమూర్తిగారలు ప్రసంగించుతూ తాలూకాలోని ఆంధ్రులు వందలకువందలుగా సత్యాగ్రహోద్యమంలో పాల్గొనవలసివుస్తోందిం చారు. ఈసత్యాగ్రహోద్యమం ఆంధ్ర సమితికి చెందిన కార్యాచరణసంఘం ఆధ్వర్యాన జరుగుతున్నది.

వాయకులు ప్రసంగించిన తరువాతి ప్రజాసోషలిస్టుపార్టీకి చెందిన వి. వెంకటదాసు, కృషిక్ పార్టీకి చెందిన శ్రీమన్నారాయణగారలు ప్రసంగించుతూ ముక్కోటిఆంధ్రులు ఈ ఉద్యమాన్ని పరిశీలించుతున్నారనీ, అవసరమైతే వేలాది వాలంటీరులు ఈ ఉద్యమంలో ప్రవేశించగలరనీ, బళ్ళారి ఆంధ్రరాష్ట్రంలో కలిసేవరకు విశ్రమించేదిలేదనీ అన్నారు.

భీమసేనాచారిగారు కన్నడిగుల తరపున ప్రసంగించుతూ తాను కన్నడిగుడనే అయినప్పటికీ ఈ తాలూకాలోని 1,84,000 మంది ప్రజల క్షేమం దృష్ట్యా ఈ తాలూకాను ఆంధ్రరాష్ట్రంలో కలుపవలెనని చేలాది కన్నడిగులలో తాను కోరుకుడనీఅన్నారు. వీలయినంతత్వరలో ఈ పందర్భంలో అందుకు కన్నడిగులేగల పత్యాగ్రహదళానికి తాను నాయకత్వం వహించనున్నానని కూడా ఆయన వెల్లడించారు.

పురపాలక సంఘం అభ్యర్థన

బళ్ళారి, జూన్ 8: "పాక్షిక దృష్టితో తిగిసిన్న నిదర్శనలు శేకరించకుండా ఈ తాలూకా భవిష్యత్తుగురించి శ్రీ మిశ్రా యిచ్చిన తీర్పుపట్ల, ఆ తీర్పును అమోదించిన కేంద్ర ప్రభుత్వ చర్యకు ఈ సభవారు తమ అసమ్మతిని తెలియ చేస్తున్నారు. ఈ తీర్పు ఈ పట్టణ ప్రజల శ్రేయస్సుకు, ఈ తాలూకా ప్రజల భావి భాగ్యోదయానికి అవరోధంగా వున్నదని వారు భావించు తున్నారు. ప్రభుత్వ నిబంధనాల కనుగుణంగా యేర్పడిన ఈ పురపాలక సంఘంవారు ఈ సమస్య గురించి చేసిన తీర్మానం ఈ పట్టణ ప్రజల అభిప్రాయాన్ని స్పష్టం చేస్తున్నది. ఇటువంటి తీర్మానాన్ని శ్రీ మిశ్రా నిర్లక్ష్యం చేసినందుకు ఈ సంఘంవారు తమ అసమ్మతి తెలియ చేస్తున్నారు," అని ఈ నెల 5వ తేదీన జరిగిన బళ్ళారి పురపాలక సంఘం అవసర సమావేశంలో ఒక తీర్మానం చేశారు.

ఆ తీర్మానంలో ఇంకా యిలా వున్నది:

"ఈ పురపాలక సంఘంవారు ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని విస్మరించి ఈ తాలూకాను మైసూరుసంస్థానంలో కలపడానికి ఈ పురపాలక సంఘం వారు సుముఖంగా వున్నారని శ్రీ మిశ్రా సూచించినందుకు తమ విరసత తెలియ చేస్తున్నారు. ఈ సమస్యను ఆధారంగా తీసుకుని ఎన్నికలు ఏర్పాటు చేయవలెననీ తీర్మానం ఈ తాలూకా భవిష్యత్తు గురించి ఇక్కడి ప్రజల అభిప్రాయం తెలుసుకుని కార్యక్రమం ఏర్పాటు చేయవలెనని ఈ పురపాలక సంఘం వారు భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్య గురించి తుది తేలిమీద గాయమైంది. అతడు కీళ్ళ వూదగా ఇతర వార్డర్లు వచ్చారు. ఉభయపక్షాలకు సుమారుమీద యుద్ధం జరిగింది. వారిలోనూ వీరిలోనూ గూడా చాలామందికి స్వల్పగాయాలు తగిలాయి.

ఇంతవరకు ఉద్యమంలో 10 వేల మంది అరెస్టు

న్యూఢిల్లీ, జూన్ 8: జమ్మూప్రజా పరిషత్తు ఉద్యోగు సందర్భమున యింతవరకు 10 వేలమందిపైగా అరెస్టయినారని జనసంఘ కార్యదర్శి శ్రీ మౌలిచంద్ర శర్మగారు తెలిపారు.

జమ్మూ కాశ్మీరులో 5,505 మందిని కక్కడ భారత దేశంలో 5,266 మందిని అరెస్టు అయినారు. ఒక్క ఢిల్లీలో నే 4,221 మంది అరెస్టయ్యారని ఢిల్లీజిల్లా జైలులనుండి రెండు రోజుల క్రిందట విడుదల అయిన శర్మగారు తెలిపారు. దేశమంతటా పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయని ఆయన తెలిపారు.

కొరియా ఒప్పందంపై ప్రధాని నెహ్రూ వ్యాఖ్య

(1-వ పేజీ తరువాయి)

ర్పంలో చెప్పారు. ఈ వ్యవహారం చాలా క్రమతిమెత్తనిదీ వ్యవహారం. కష్టమైనట్టిన్నీ, జటిలమైనట్టిన్నీ వ్యవహారం. అందుచేతనే మేము కొంచం మల్లా సంతోషంతో లోనుకావలసి వస్తున్నదని అన్నారు.

కొరియా యుద్ధవిరమణనుగూర్చిన ఏర్పాట్లు కుదిరిన అనంతరం జరిగే రాజకీయసభలో మూలప్రాయ సమస్యలన్నీ తలెత్తుతాయి. ముఖ్యంగా చైనావిషయం వస్తుంది. కొరియా యుద్ధవిరమణ సమాధానం కుదిరిన అనంతరం సమితిలో చైనాకు ప్రాతినిధ్యం కల్పించేవిషయమై పరిస్థితి చాలా కాగుపడుతుంది. ఈ విషయాన్ని గూర్చి కామన్‌వెల్తురాజ్యాలమధ్య అభిప్రాయం చాలా మేరకు ఒక్కటిగా వచ్చుంది అన్నారు.

కొరియా పరిస్థితిపై లండన్ సంప్రతింపులు

లండన్, జూన్ 8: బ్రిటన్ కామన్‌వెల్తుదేశాల ప్రధానమంత్రులు నేడు కొరియా యుద్ధ విరమణను గూర్చి వచ్చిన కొత్త పరిస్థితులను గూర్చి చర్చలు జరిపారు.

ఈసమావేశపు బహుళా సేటితో పూర్తిఅవుతాయి. ఈ సమావేశపు సభలలో పీరింతా రష్యా, పశ్చిమరాజ్యాలమధ్య సమావేశం జరగవలసివున్న అంశాన్ని ఏకగ్రీవంగా బలపరచినట్లు తెలుస్తున్నది.

ఇక ఈ సమావేశ నిర్ణయాలను గురించి, ఫలితాలనుగురించి ఆధికారికంగా విడుదల చేయడానికి వీరు ఒక ప్రకటనను విడుదలచేస్తున్నారు. అది బహుశా రేపు సాయంత్రానికి విడుదల అవుతుంది.

ఈ ప్రకటనలో వీరు అగరాజ్యాల సమావేశంజరగవలసివున్న అవసరాన్ని బలపరిచినప్పటికీ, కొన్నుడాసమావేశాన్ని గూడా బలపరచవచ్చునని, ఈ సమావేశం ఫలితంగా అగరాజ్యాల సమావేశానికి మార్గం ఏర్పడగలదని తాను భావిస్తున్నామని స్పష్టం చేయగలరని అభిజ్ఞులు పేర్కొంటున్నారు.

ఈ సమావేశపు వివరాలు పూర్తి అయిన అనంతరం ఇండియా, పాకిస్తాన్, సిలోన్‌లు బిహా, తక్కిన కామన్‌వెల్తు రాజ్యాలవారు పేరేసమావేశమై కామన్‌వెల్తు రక్షణ సమస్యలనుగూర్చి చర్చిస్తారు.

రేపు కామన్‌వెల్తు ఆర్థిక సమస్యలను గూర్చిన చర్చలు ప్రారంభం అవుతాయి.

జకర్ హుసేన్ ఉద్బోధ

(1వ పేజీ తరువాయి)

వ్యవధిగల తోడ్పడుతుందని ఆశిస్తున్నాను

ఈసభ భారత దేశంలో జరగాలని కనడాశాఖ నిర్ణయించడం మాకు గర్వకారణమవుతున్నది ఇప్పుడు భారతదేశం లౌకిక ప్రజాతంత్రరాజ్యంగావున్నది ప్రజలు ఉత్తమ సంప్రదాయాలు కలవారు విజ్ఞాన దీపులలో తాము బాధించిన మహత్కార్యములకు భారతీయులు గర్విస్తూ వుండడం తమకూ మే బిప్పటికీ ఈ నాటి సవాలును వారు బాగా తెలుసుకుని వున్నారు దానిని యెదుర్కొనడానికి సిద్ధంగా వున్నారు

"ఆసియాలోజీవిత పద్ధతులు శీఘ్రంగా మారుతున్నవి. పాశ్చాత్య తత్వం వెనక్కు పోయింది మధ్య యుగముల నాటి భూస్వామ్య వ్యవస్థ అదృశ్యమవుతున్నది పరిపాలన త్వరలోనే అంతే మవుతుందని కనిపెట్టడానికి ఒక ప్రత్యేక సమయం లేదు. సాధ్యమైనంత త్వరలో పరిపాలనను అంతం చేయడానికి మా ప్రజలు, ప్రభుత్వం పేగిర పడుతున్నది. పరతంత్రతవల్ల కలిగే కష్టాలను అనుభవపూర్వకంగా తెలుసు. నూతనంగా చేకూరిన స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్న ఆసియావారు మన సంస్థలే అత్యుత్తమైనవనే అహంభావం, ఇతరుల సంస్థలు తిస్కరణ అనే అహంభావం కలిగి వుండకూడదు. తమ జీవిత విధానానికి తగిన సంస్థలను పంచుకునే అధికారం అన్ని దేశాల వారికీ వున్నది. వివిధ జీవితాలు ఒకరినొకరు అర్థం చేసుకోడమూ, ఒకరిపై మరి యొకరు సానుభూతి కలిగి వుండడము, సహకారం చేసుకోడమూ అవసరము.

భిన్నాభిప్రాయమైన ఈ ప్రసంగంలో విశ్వవిద్యాలయాలవారు తమ బాధ్యతను గుర్తెరిగి వున్నారు. శాంతికార్యాల సాధనకు విజ్ఞాన శక్తిని సమీకరించడం అవసరమని మన సంస్థకు బాగా తెలిసే వున్నది. వివిధ దేశాల వారిమధ్య సహృద్భావ

విద్యార్థుల పరీక్షా ఫలితాలు

సప్లిమెంటరీ జాబితా ప్రకటించాలని విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 8: శ్రీయుతులు వేమూరి కృష్ణ, ఎం.ఎల్.ఎ., టి. లక్ష్మీనారాయణరెడ్డి ఎం. ఎల్. ఎ., ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి యం. సిద్ధయ్యగారలు, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులకి, ఒక విజ్ఞాపన పంపుతూ, 1953 మార్చి నెలలో విడుదలయిన పరీక్షా ఫలితాలు చాలా విరాళంగా ఉన్నవని, సప్లిమెంటరీ జాబితా ప్రకటించడం ఆలస్యమవుతుందని తోచారు. ప్రిలిమినరీ పరీక్షలో మార్కులు 19 మంది, ఇంటర్మీడియేట్ లో మార్కులు 22 మంది, బి. ఎ. లో మార్కులు 12 మంది విద్యార్థులు మార్కులు 80 మంది ఎస్. ఎస్. ఎల్. సి. లో మార్కులు 81.7 మంది ఉత్తీర్ణులు కావడం యేమాత్రమును సంతృప్తికరంగా లేదని విన్నవించారు. విద్యాప్రమాణాన్ని పెంచవలసిన ఉద్దేశ్యం, ఉత్తీర్ణుల సంఖ్యను కుదించడంలేదు, ఆరంభిత ఫలితం పరుగుపరుగు పోకపోగా, విద్యారంగం విస్తృతంకాక, అవాంఛనీయ పరిణామాలు పృథివ్యలకవని, విద్యాప్రమాణాన్ని పెంచుటకు, యీ పద్ధతి తొడ్పడదనీ, ప్రస్తుత విద్యా విధానంలో మార్పు పరీక్షా విధానంలోను మార్పులు చేసి, విద్యాబోధన కార్యక్రమాల అభివృద్ధి చేసినప్పుడే విద్యా ప్రమాణం, విద్యారంగ విస్తరణ సాధ్యంకాగలదని విజ్ఞాపనలో తెలియజేశారు. ఈ సంవత్సర మున్నూ యిటీవలి సంవత్సరాలలో ఎక్కువమంది విద్యార్థులు తప్పడానికి కారణం, విద్యార్థులు చదువక అశ్రద్ధ చేయడంగాదని, విద్యా కార్యక్రమాల లోపమున్నూ ఉపాధ్యాయుల కొరత, ముఖ్య కారణమని, ప్రస్తుత పరీక్షా విధానంవల్ల, ఏ విద్యార్థి తెలివిగల వాడో, ఏ విద్యార్థికాడో తెలుసుకొనుటగూడా కష్టమని తెలుపుతూ అందుకు ఉదాహరణగా, అత్యల్పమైన శేషాలో పరీక్ష ఉత్తీర్ణులైన తప్పిన విద్యార్థుల మార్కులు విజ్ఞాపనలో పేర్కొన్నారు.

ఎక్కువమంది విద్యార్థులను ఉత్తీర్ణులుగా చేసినందున విద్యాప్రమాణం తగ్గకపోవడ మటుంచి, విద్యారంగం విస్తృతం కాగలదని, విద్యాబోధనకు తగు సదుపాయాలు కల్పిస్తే, విద్యార్థులు గూడా శ్రద్ధవహించి చదువగలరని, కాబట్టి యీ విషయాన్ని పాలనభూతితో విచారించి, విద్యార్థి లోకానికి న్యాయంచేయాలని వేడారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు సమాధానం చెబుతూ, ప్రస్తుత విద్యా విధానంలో లోపాలున్నమాట నిజమేనని, ఒప్పుకున్నట్లున్నా, సప్లిమెంటరీ జాబితా ప్రకటిస్తే, యూనివర్సిటీ కోర్టువారు సంతాయిషీ అడుగుతారని, యితర యూనివర్సిటీలు, యీ ఫలితాలను గుర్తించవని. అయినా యీ విషయం ఆలోచించెదనని సమాధానం చెప్పినట్లున్నా అంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి తెలుపుతున్నారు.

శ్రీయుతులు ఎస్. వి. ఎల్. నరసింహారావు సుబ్బరాజు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు వావిలాల గోపాలకృష్ణ టి. లక్ష్మీనారాయణరెడ్డి కె. వి. ఎస్. పద్మనాభరాజు (ఎం. ఎల్. ఎ. లు) ఆంధ్రవిద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి సిద్ధయ్య గుంటూరు జిల్లావిద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి పి. సుబ్బారావు గారలు, యీ విధంగా ఒక విజ్ఞాపన విద్యామంత్రిగారికి సమర్పించారు.

శ్రీకాకుళంజిల్లాలో చేనేత పారిశ్రామికుల దుర్భర స్థితి

రక్షణకై జిల్లాచేనేత కాంగ్రెసు కార్యదర్శి అభ్యర్థన

నరసన్నపేట, జూన్ 1: జిల్లాలోని చేనేత పారిశ్రామికుల దుర్భరస్థితిని వివరిస్తూ జిల్లా చేనేత కాంగ్రెసు కార్యదర్శి కొల్లి చంద్రశేఖరరావుగారు యిలా ప్రకటిస్తున్నారు.

"గడిచిన 6 మాసాలుగా జిల్లాలోని చేనేత పారిశ్రామికుల స్థితి మరీ అధ్వాన్నమయినది. ఆకలిబాధలకుగూడ గురి అగుచున్నారు. ముసిరుకున్న గంజి లభించడంలేదు. దీపారాధన తాలూకాలోని పరిస్థితి మరీ ఘోరంగా వున్నది పైగా యిటీ మొట్టమొదటిదాయెను.

పదిరోజులలో ఎంతో నైపుణ్యం చూపే పరిస్థితి యిలాఅయినది. ప్రభుత్వం ప్రజలు పరిస్థితి గమనించాలని కోరుచున్నాను.

జిల్లాలో 80 సహకార సంఘాలున్నవి. అవి అయినా పనిచల్పించేస్థితిలో లేవు. బట్టలు విడుదల కాకపోవడంవలన జిల్లా బ్యాంకు అప్పయివ్వడంలేదు. ఈ సంవత్సరానికి దు 80 వేలు మాత్రమే మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

సహకార సంఘాలస్థితి యిలా వుండగా, బట్టలకు గిరాకులుకూడా మూలు అడ్డాన్సు చేయడం మానివేశారు. నెలకు మగ్గానికి రు 10/- లు కూడ పని చూపలేకపోతున్నారు. ఫలితం గా ముసిపోవు వారు ఎక్కువైనారు. ప్రభుత్వం యిప్పటికైనా పరిస్థితి గమనించి మిల్లులు చీరెలు, ధోవతులు తయారు చేయడం నిషేధించి పారిశ్రామికులకు రక్షణ కల్పించాలి".

నూనెగానుగ పరిశ్రమకు రక్షణ కల్పించాలి

కాకినాడ, జూన్ 1: నువ్వులనూనె మరలవాడకం తగ్గించి, ఎడ్ల గానుగల పరిశ్రమకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాని కోరుతూ నిన్న జరిగిన పట్టణ పౌరసంఘపడిన తీర్మానం సంఘ సమావేశంలో తీర్మానించారు.

శ్రీ తులాబంధుల నాగేశ్వర రావు గారు మాట్లాడుతూ చాకలిపాపు మంగలిపాపులపై పన్నులు తొలగించాలనీ పౌరసంఘ పడిన అభివృద్ధికి ప్రత్యేక శాఖ నెలకొల్పాలనీ, గృహసౌకర్యాలు కల్పించాలనీ, హైస్కూలులో చదివే విద్యార్థులకు పుచిత వేతనాలు యివ్వాలనీ కోరారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు సమాధానం చెబుతూ, ప్రస్తుత విద్యా విధానంలో లోపాలున్నమాట నిజమేనని, ఒప్పుకున్నట్లున్నా, సప్లిమెంటరీ జాబితా ప్రకటిస్తే, యూనివర్సిటీ కోర్టువారు సంతాయిషీ అడుగుతారని, యితర యూనివర్సిటీలు, యీ ఫలితాలను గుర్తించవని. అయినా యీ విషయం ఆలోచించెదనని సమాధానం చెప్పినట్లున్నా అంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి తెలుపుతున్నారు.

(శ్రీయుతులు ఎస్. వి. ఎల్. నరసింహారావు సుబ్బరాజు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు వావిలాల గోపాలకృష్ణ టి. లక్ష్మీనారాయణరెడ్డి కె. వి. ఎస్. పద్మనాభరాజు (ఎం. ఎల్. ఎ. లు) ఆంధ్రవిద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి సిద్ధయ్య గుంటూరు జిల్లావిద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి పి. సుబ్బారావు గారలు, యీ విధంగా ఒక విజ్ఞాపన విద్యామంత్రిగారికి సమర్పించారు.

యువకుని మరణం

పొద్దుటూరు, జూన్ 6: శ్రీ నరపురెడ్డి రత్నశ్రీ పండిర్పంలో కలిగి సుబ్బయ్య అనే అతను ప్రమాదవశాత్తు రథంకిందపడి మరణించాడు.

మంత్రిగారు, యీ విషయంలో తాను చేయగలిగినదేమీలేదని విశ్వవిద్యాలయం స్వపరిపాలనాధికారం గల సంస్థ అని జవాబిచ్చారట.

నవవికసిత పుష్పంవలె తాజాగా, మనోహరంగా ఉండండి...



హమాం టాయిలెట్ సబ్బును వాడుడు

హమాం క్రొత్త సువాసన కలది...మరియు ఎక్కువ కాలం మన్నునుకూడా!

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ — తాతా తయారు

వరంగల్లుజిల్లాలో మండుటెండలు

వడిగాడ్పులకు 7 గురు పసివారి మరణం

వరంగల్, జూన్ 6: గత నెలలో జులైమండి నివసిస్తాభివృద్ధి యుగుచున్నప్పుడు ఎండవల్ల వరంగల్ జిల్లా మొత్తం అత్యంతబాధల సంభవిస్తున్నట్లు పటువరకు అందిన ఆధారాలు తెలుపుతున్నవి. కొత్తగూడెం పర్వతపేట, మానుకోట ప్రాంతాలలోను, తిమిరిర ప్రాంతములలోను అగ్ని ప్రమాదములవల్ల దాదాపు 3 యిళ్లు దగ్ధమై, దాదాపు 3 లక్షల రూపాయిల విలువగల ఆస్తి నష్టమైనట్లు ఈ వార్తలు తెలుపుతున్నవి. ఈ అగ్నిప్రమాదాలు జరిగిన ప్రాంతాలలో వెల్లడానికి వీలైన తోటకూరలు వరంగల్లునుండి అగ్నిమాపకదళం వెళ్లి అదిరకపోకపోతే, కాని ప్రాకృతికంగా ఉన్న నీటికొరతవల్ల ప్రమాదాలు విలువరింపుట కష్టమైపోయింది. వడిగాడ్పులవల్ల పసిపిల్లలకు అత్యంత ప్రమాదస్థితి ఏర్పడినట్లు తెలుస్తున్నది. మొన్న ఒక్కరోజే జాబితా 7 గురు పసివారు (5 పసి లోపు వయస్సు కలవారు) మరణించారు. ఉదయం 8 గంటలకే భరించలేకపోవడం తీవ్రమైన ఎండ సాయంకాలం 6 గంటలవరకు తగ్గటలేదు. నిన్నటి కి కాలైన ఎండ వేడిమి 120 డిగ్రీలు. మొన్న 119 అవలేకున్న 118. అతగా క్రమంగా ఒక్కొక్క డిగ్రీ ఎక్కుతున్నదన్నమాట. మే నెల 15 వ తేదీన ఉష్ణోగ్రత 115 డిగ్రీలు. (వ్య. వి.)

వరంగల్లుకు స్వామీజీ రాక

వరంగల్, జూన్ 7: రేపు 10 వ తేదీన పంచాయతీ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానంద తీర్థగారు ఇటికి వస్తున్నారు. ఇటీవల జరిగిన పట్టణ కాంగ్రెసు ఎన్నికలను గూర్చియు, మునిసిపల్ కాంగ్రెసు పార్టీనుండి విడిపోయిన వారిని గూర్చియు, కాంగ్రెసేతర పక్షాలనుండి కాంగ్రెస్ పార్టీలో చేరదలచినవారి ధరఖాస్తులను గూర్చియు విచారిస్తారనీ, ఎర్పడిన భేదాభిప్రాయాలను పరిష్కరించి ఐక్యతను కల్పించ యత్నిస్తారనీ తెలుస్తున్నది.

ఇటీవల జరిగిన పట్టణ కాంగ్రెస్ ఎన్నికలలో ఒక వర్గంవారు పూర్తిగా సంస్థను ఆక్రమించటం, వీరికి అండగా నుండిన వాలాంటిది, జనరల్ ఎన్నికలలోను, మునిసిపల్ ఎన్నికలలోను కాంగ్రెసేతరులను బహిరంగంగా బలపరచటం "ఆంధ్ర పత్రిక" పాఠకులకు విదితమే. ఈ తీరుతుటాటాదారులను వెనుక వేసుకొని ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షులు వ్యవహరిస్తున్నారని లోపలి కాంగ్రెసు ప్రముఖులు ఆరోపిస్తూ కార్యవర్గములో మండ నిరాకరించిరి. ఈ కారణమును పురస్కరించుకొనియే. కొందరు మునిసిపల్ కాంగ్రెసు పార్టీ సభ్యులు పార్టీకి రాజీనామా ఇవ్వడం ఫలితంగా ఒక అధికార ప్రతిపాదన ఓడిపోవడం జరిగింది. ఈ ఓటులను ఒకవిధంగా అవిశ్వాసంగా భావించిన పెద్దలు కొందరు తమ వర్గాల మధ్యనున్న వైషమ్యాలను, విభేదాలను తొలగించి పూనుకొని యుండిరి. దాని ఫలితమే ఈ స్వామిజీ రాకయని విశ్వసనీయంగా తెలుస్తున్నది. స్వ. వి.

సిరిగుప్ప కాంగ్రెసు కార్యాలయం దగ్ధం

ఒకని దుర్మరణం మరొకనికి తీవ్రగాయాలు

బళ్ళారి, జూన్ 8: ఇక్కడికి 35 మైళ్ళలో ఉన్న సిరిగుప్పలో, కాంగ్రెసుపార్టీ ఎన్నికల కార్యాలయంలో అగ్నిప్రమాదం సంభవించి, కార్యాలయం పూర్తిగా తగులబడి పోయింది. ఒకరు మరణించాడు. ఇంకొకనికి తీవ్రంగా గాయాలైనవి. అతనిని ఆస్పత్రిలో చేర్చారు.

కర్నూలు నియోజకవర్గంనుంచి, ప్రజాప్రతినిధి పదవికు జరిగే ఉపఎన్నిక సందర్భంలో, కాంగ్రెసుఅభ్యర్థి హెచ్. సీతారామరెడ్డిగారి పక్షాన ప్రచారం చేయడానికి గాను, యీ కార్యాలయం యేర్పాటు చేయబడింది. కార్యాలయంలో నిల్వచేసి ఉంచిన పెట్రోలు పిప్పంటుకొనడంచేత యీ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తున్నది.

ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవం

హిందూపురం, జూన్ 4: హరిజనవాడలో ప్రగతి ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలకు పార్లమెంటు సభ్యులు శ్రీ కె. యస్. రాఘవాచార్యులు గారు నిన్న హాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ కె. వి. శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన వహించారు. ప్రధానోపాధ్యాయులు సభికులకు స్వాగతమిచ్చారు. శ్రీ రాఘవాచారిగారు ఉపాధ్యాయులు బాలురను ఉత్తమపౌరులుగ, దేశసేవకులుగ తీయాలని చేయాలని కోరారు.

యానాం వస్తువుల స్వాధీనం

అమలాపురం, జూన్ 6: సెంట్రల్ ఎక్సైజు ఇన్‌స్పెక్టరు యం. యం. రహీమ్ నిన్న ఉదయం ఒకనివద్ద 750 రూ లు ఖరీదుచేసే, పాకీలు, పెన్సిళ్ళు యింకా అనేక రకాల వస్తువులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ వస్తువులు ఫ్రెంచి యానాంనుంచి దొంగతనంగా రవాణా అవుతున్నవిగా అనుమానింపబడుతున్నవి. (వ్య. వి.)

రాష్ట్ర వార్తలు

కాశీపాడు

శ్రీ పెట్టి వేదయ్యగారి అధ్యక్షతన బుద్ధజయంతి జరిగినది. ఉద్ధరాజు వెంకటపతిరాజు, పెద్దిశెట్టి సీతారామరాజు, వరదరాజులు, కరిపెద్ది రామకృష్ణమూర్తిగార్లు ప్రసంగించారు. మేళతాళాలతో బుద్ధుని చిత్రపటంతో గ్రామంలో పెద్దవూరేగింపు జరిగింది. జాతకథ ప్రదర్శనాలు జరిగింది.

గుంటూరు

శ్రీ భ్రమరాంబా సహిత మల్లేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవం యిదివరకే నెలలో జరుపబడింది. శ్రీ పంచదూరి శ్రీ రామారావు, పన్నాల వెంకటలక్ష్మీనారాయణ శాస్త్రిగార్లు పుత్రవ నిర్వహణలో తొడ్పడినారు. హరికథలు భజనలు యేర్పాటు చేయబడినవి. శ్రీ తిరువళ్లూరి యతిరాజులుగారి వేదపారాయణం, శ్రీమన్ సత్యనారాయణశాస్త్రిగారి గాత్ర శ్రీ చేతి శ్రేష్ఠకుల మన్న పలవందిరి. పిల్లలమర్రి రామదాసుగారు భక్త మార్కండేయ చరిత్ర చక్కగా చెప్పారు.

చీరాల

రొంపేటు భూముల విక్రయమై నియమించబడిన స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగారి కార్యాలయం యిటీవలే తెరువబడినది. త్వరలో కార్యకలాపాలు ప్రారంభం కానున్నవని తెలుస్తున్నది.

గూడూరు

అభ్యుదయ సమితివారు కంకర జయంతిని మే 26న జరిపారు. శ్రీ శివశంకరస్వామివారు ప్రసంగించారు. అభ్యర్థులు పుష్పార్చనానంతరం పథనుగనిరి.

ఏలూరు ముక్కల

శ్రీ పార్వతీశ్వరస్వామి కల్యాణోత్సవం మే 26న జరిపారు. శ్రీ శివశంకరస్వామివారు ప్రసంగించారు. అభ్యర్థులు పుష్పార్చనానంతరం పథనుగనిరి.

ఏలూరు

హైదరాబాదు పంచాయతీలో పశువైద్య శిక్షణాలయాల స్థాపనాపక్ష్యతను గురించి గ్రామీణులను వివరిస్తూ శ్రీ సురవరం ప్రతాపరెడ్డి, ఏ జెర్ల శ్రీరాములు పాదరి గార్లు కొన్ని గ్రామాలలో ప్రచారం గావించారు. పిదప మే 31 వ గడ్డాల రాణీగారి బంగళాలో జరిగిన విందులో పాల్గొన్నారు.

ఒంగోలు

మున్సిపల్ హైస్కూలు పాత విద్యార్థిసంఘ వార్షికోత్సవం శ్రీ తాళ్ళ లక్ష్మీనరసింహ స్వామిగారి అధ్యక్షతన జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ రాఘవరావు, జి. సర్వేశ్వరనారాయణగార్లు ప్రసంగించారు. రావు అండ్ పార్టీవారు ప్రాణత్యాగం అనునాటకం ప్రదర్శించారు. ఉత్తమ నటులకు బహుమతులు యిచ్చారు.

పాదవినాశనం

దివి తాలూకా పాపవినాశనగ్రామములో గ్రంథాలయ పనంతోత్సవములు సందర్భమున స్థానిక బాలసరస్వతీ గ్రంథాలయము యొక్క ప్రథమ వార్షికోత్సవము మే 25 వ తేదీని జరిగినది. ఉదయము పరిసరగ్రామాల్లో గ్రంథాలయ ప్రచారం జరిగినది. రాత్రి 9 గంటలకు శ్రీసుందర వెంకట రత్నంగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగెను. గ్రంథాలయముల ప్రయోజనములను గూర్చి శ్రీజి. వెంకటాచార్యులుగారును గ్రంథాలయ నిర్వహణమును గూర్చి శ్రీ జి. వి నరసింహాచార్యులుగారును. ఆంధ్ర గ్రంథాలయోద్యమము గూర్చి శ్రీపాతూరి సీతారామయ్యగారు ఉపన్యసించారు. సభా సంతరం యీ వుత్సవ సందర్భంలో జరిగిన ఆటలపోటీలలో గెలిచినవారికి బహుమతులు యివ్వబడినవి. తర్వాత విచిత్రవేషాలు "పద్మావతీ పెళ్లి" అనునాటక ప్రదర్శింపబడినవి.

గుడివాడ

పాకాకొన్నప్పుడు, కర్యాలపల్లి పూర్ణచంద్రుడు కుగారు సూపెస్ అనువానికి 4 నెలలు తిరుపతి అనే వానికి 8 నెలలు కఠిన శిక్షలు విధిస్తూ స్థానిక సబ్ మేజిస్ట్రేట్ వి. రమణయ్యగారు తీర్పు చెప్పారు.

స్థానిక న్యాయవాది సంఘంవారు శ్రీఅట్లూరి ధర్మారావుగారి అధ్యక్షతన మే 28 వ సమావేశమై శ్రీ వి. కనకబాబయ్య చౌదరిగారి మరణంపట్ల తమ సంతాపం ప్రకటించారు. కార్యనిర్వాహక సభకు శ్రీబుర్రా లోకాభిరామయ్యగారిని ప్రతినిధిగా ఎన్నుకొన్నారు. మరికొన్ని తీర్మానాలు ఆమోదించారు.

వాడరేవు

ఈ గ్రామములోని యువకులు సమావేశమై 'నవ్యాంధ్ర కళాసమితి' అను పేర ఒక విజ్ఞానసమితిని స్థాపించిరి. శ్రీ కొజ సుబ్బారావు, గారు అధ్యక్షులుగను శ్రీ సుద్దిశేష వెంకట నాగేంద్రంగారు ఉపాధ్యక్షులుగను శ్రీ పెండెం సూర్యనారాయణగారు, కార్యదర్శిగను, శ్రీ కొజ రాధాకృష్ణమూర్తిగారు కోశాధికారిగను, శ్రీ యుతులు మద్దిసుబ్బారావు, ముప్పాళ్ళ రామలింగారెడ్డి, మాదలోయిన వెంకటేశ్వర్లు, మాదం వెంకటేశ్వర్లు, దాసి కోటయ్య, మారు బోయిన బాల కోటయ్యగార్లు సభ్యులుగను ఎన్నుకొనబడిరి.

తెనాలి

రవుదారి బంగళాలో రెవిన్యూ మంత్రి శ్రీ కూనిక్యపేలు కాయకరగారిని రాష్ట్రీ రాజకీయ బాధితుల సంఘ కార్యదర్శి పమిడిపాటి కృష్ణమూర్తి, మూలేటి కాకర్లమ్మయ్యగార్లు కలుసుకుని రాజకీయ బాధితుల యిబ్బందులను వివరించారు. మంత్రిగారు సమాధానమిస్తూ రాజకీయ బాధితులకు తగు సౌకర్యాలు కలుగజేయుగలమని త్వరలో ప్రభుత్వ ప్రకటన వెలువడగలదని అన్నారు.

యలమంచిలి

తమిలు ఫిర్కా రైతులు 400 మంది శ్రీ ఉప్పీడు పొగరుబుగారి నాయకత్వమున ఆకలి యాత్రగా వెళ్లి యలమంచిలి తహశీలుదారును కలుసుకుని తమ యిబ్బందులను విన్నవించారు. జిల్లా కలెక్టరుకు తెలియజేస్తానని వారు సమాధాన మిచ్చారు. త్వరలో కొన్ని కోట్లు పనులు ప్రారంభించుతారని పి. డబ్ల్యు. డి. అసిస్టెంటు యింజనీరుగారు తెలియజేశారు.

పీలూరు

శ్రీ విద్యారణ్యస్వామి జయంతి శ్రీ నారాయణానంద సరస్వతీస్వాములవారి అధ్యక్షతన శ్రీ నరసింహాచార్యులవారి అధ్యక్షతన జరిగినది. శ్రీ కరిశపాటి మల్లప్పధాన, వాజపేయం సుబ్రహ్మణ్యశాస్త్రిగార్లు ప్రసంగించారు. శ్రీమతి లింగాల దుర్గిణమ్మగారు పేదపాఠశాలకు 3 ఎకరాలభూమి విరాళమిచ్చారు.

తిరువతి

జేవస్థానంవారు నిర్వహించిన వేదపాఠశాలలో 80 శేడీలో ముగిసినవి. చివరిరోజు కార్యక్రమానికి శ్రీవి. శంకరశాస్త్రాయణ అధ్యక్షత వహించారు. హిందూమతి బోధ్యత్యమును గురించి, యిటువంటి పాఠశాలల ఆవశ్యకతను గురించి వి. వి. రామానుజాచార్యులు ప్రసంగించారు. శ్రీ వి. అన్నారావుగారు యోగ్యతాపత్రాలు బహూకరించారు. శ్రీయుతులు టి. యస్. కృష్ణమూర్తి, యస్. వీరశాస్త్రాయణ, శ్రీమతి పద్మగార్లు ప్రసంగించారు.

జేవస్థానం బస్సురవాణాశాఖకు చెందిన డ్రైవర్లు, కండక్టర్లు యిటీవల శ్రీ ఇ. మునుస్వామి నాయుడు అధ్యక్షతన సమావేశమై తమ యిబ్బందులను జేవస్థానం అధికారులు గుర్తించవలసిన చిత్తూరుజిల్లా మోటారుబస్సు కార్మికయూనియన్‌లో పథ్యులు గా చేర నిశ్చయించారు. తగు వర్యలు గైకొనుటకుగాను యం.వి. రామన్నను నియమించారు.

విజయవాడ

ఆంధ్రఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్‌వారి అధ్యర్యాన కమ్మహాస్టలు నందు గత నెల 29, 30, తేదీలలో చిత్రకళాప్రదర్శనం యేర్పరచబడినది. ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ యం. వి. రాఘవయ్యగారు స్వాగతమిచ్చారు. శ్రీ పెడిగ రాజుగారు ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు. మూలేటి మల్లికార్జునరావు, జి. సంజీవదేవు, కె. వెంకటేశ్వర్రావుగార్లు కళ - ఫోటోగ్రఫీలకుగల సంబంధాలను గురించి ప్రసంగించారు. శ్రీ డి. గరటయ్యగారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగినది. పలువురు ప్రసంగించిన అనంతరం పి. వీరన్న అధ్యక్షులుగాను, కె. పరశురాం ఉపాధ్యక్షులుగను, యం. వి. శ్రీనివాసరావు కార్యదర్శిగను, జి. హెచ్. వెంకటేశ్వర్రావు సహాయ కార్యదర్శిగను ఎన్నుకున్నారు.

ఉత్తమ చిత్రాలకు ఎ. జి. యం. సోమయాజి గారు బహుమతులు పంచారు.

సంఘ సంస్కర్త, శ్రీ కందుకూరి వీరేశలింగంగారి వర్ధంతి ప్రార్థన సమావంలో మే 27 వ శ్రీ దూదిపుండ్ల వెంకయ్యగారి అధ్యక్షతన జరిగినది. అనంతరం సూర్యనారాయణమూర్తి, పెండెం కృష్ణయ్యగార్లు ప్రసంగించారు.

చాగంటిపాడు

శ్రీ చెన్న కేశవస్వామి గ్రంథాలయం తరపున గ్రంథాలయ వసంతోత్సవాలు గతనెల 30 వ జరిగినవి. పరస్పతీపటం పటముతో పూరేగింపు చెండా ప్రతిష్ఠాపన, జరిగినవి. హాయంత్రం జరిగినసభలో శ్రీ బండి నాగేశ్వర్రావుగారు గ్రంథాలయాల అవశ్యకతను గూర్చి ప్రసంగించారు. అనంతరం పిల్లలకు బహుమతులు పెట్టబడినవి.

కారెపాకం

యువజనసంఘ సర్వసభ్యసమావేశం శ్రీ కొల్లి భద్రయ్యగారి అధ్యక్షతన జరిగినది. సుమారు 2500ల జనాభా కల్గిన యీ గ్రామంలో వైద్యశాల, పోస్టాఫీసు లేకపోవడం విచారకరమనీ, తక్షణం ఆ సౌకర్యాలు కలుగజేయాలనీ తీర్మానించారు.

కొత్తపాడు

శ్రీ పెన్నాల్ప రామభద్రశాస్త్రి శ్రీ రామకృష్ణ పరమహంస పూజామందిరం గ్రంథాలయములను స్థాపించారు. ఈ సందర్భంలో ప్రముఖులు పాల్గొనారు. పరమహంస చిత్రపటంతో పూరేగింపు, పిదప హరికథ, నాదస్వరకచేరీ జరిగినవి. పిదప సభ జరిగినది. శ్రీ కాడియేటి విశ్వనాథం ప్రభృతులు పరమహంస జీవితవిశేషాలను వివరిస్తూ ప్రసంగించారు.

రేడియో

గురువారం జూన్ 11 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7.0 తెలుగున వా॥ 7.15 సుప్రభాతం (వి) వరకు 7.30 మద్రాసువరకు 8.0 ఆంగ్లమున వా॥

మ॥ 1.0 మద్రాసు (వి) వరకు 1.30 మద్రాసు (ఎ) వరకు 1.40 హిందీలో వా॥ 1.50 తెలుగున వా॥ 2.0 మద్రాసు (వి) వరకు 2.10 హిందీపాటలు 4.0 వాద్య సంగీతము.

సా॥ 5.30 సి. వి. పరోజ 5.50 ఎస్. అప్పలాచారి వీణ 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6.15 సంగీత శిక్షణ 6.30 గ్రామస్థుల కార్యక్రమం 7.0 తెలుగున వా॥ 7.15 గ్రామస్థుల కార్యక్రమం 7.30 పాటూరి ఎ. జి. సుబ్రహ్మణ్యం 7.15 విజ్ఞానశాస్త్ర పరిశోధన (పరిచయ) పోతా ప్రకడ వెంకటసుబ్బారావు 8.0 సి. వి. పరోజ (గాత్రం) 8.30 ఎస్. అప్పలాచారి వీణ 9.0 ఆంగ్లమున వా॥ 9.15 శీతాకాలపు ఎ. శ్రీ వి. వా. వ.

మద్రాసు (ఎ)

ఉ॥ 7.0 భక్తిగీత 7.15 తమిళమున వా. 7.30 టి. యస్. వీరరాఘవన్ టి. యస్. కె కాంతం జంట గాత్రములు 8.0 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12.30 ఎస్. రాజేశ్వరి (గాత్రం) 1.0 మహిళామండలి 1.30 తెలుగులో (వి) 1.40 హిందీలో వా. 1.50 గానమంజరి (వి) 2.0 తమిళమున వా. 2.10 హిందీ పాటలు 2.30 నీలకంఠ శాస్త్రి 4.0 మద్రాసు (వి) వరకు 4.30 పాశ్చాత్య సంగీతం (వి)

సా॥ 5.30 వి. వి. కృష్ణయ్య నాదస్వరం 6.0 ఆంగ్లమున వా. 6.15 మలయాళ పట్టాభిరామన్ (గాత్రం) 7.0 క్లారినెట్ నిలయ విద్వాంసుడు 7.15 తమిళమున వా. 7.30 అపూర్వ రాగంగళు ఘంట (తమిళ ప్రసంగం) 7.45 మద్రాసు (వి) వరకు 8.45 కర్రి కుడి పాలబసయ్యర్ వీణ 9.0 ఆంగ్లమున వార్తలు 9.15 అనువాదుల కవి రాయబాటక కీర్తనలు (ఆంగ్ల ప్రసంగం), 9.30 మధుసూదన ఎస్. జోషీ, 10 పాశ్చాత్య సంగీతం (వి).

మద్రాసు (వి)

ఉ॥ 7 తెలుగున వా॥, 7.15 ఉదయగానం (వి), 7.30 మద్రాసు (ఎ) వరకు.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12.30 మద్రాసు (ఎ) వరకు, 1 గీత మాలిక, 1.30 ఆంగ్లమున వా॥, 1.40 గీతమంజరి (వి), 1.50 తెలుగున వా॥, 2 జిల్లాలా నిలయ విద్వాంసుడు, 2.10 హిందీపాటలు, 2.30 మద్రాసు (ఎ) వరకు, 4 తిరువనంతపురం ఎస్. పద్మనాభ అయ్యర్ (గాత్రం), 4.30 మద్రాసు (ఎ) వరకు.

సా॥ 5.30 మద్రాసు (ఎ) వరకు, 6.15 టి. కె. రాధాకృష్ణన్: తెలుగు (వి), 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥ 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 ప్రయాణ అనుభవములు, 7.45 ఉస్తాద్ ఫయాజ్ ఖాన్ కర్ణాటకపరి జానపద గేయాలు 8.15 మద్రాస్ (ఎ) వరకు 9.30 టి. పి. వైద్యనాథన్ 10 శ్రోతలుకోరిన పాటలు (వి).

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వార్తలు 7.15 డి. పరోజ 7.35 ప్రేమసిన్హ (గాత్రం) 8 ఆంగ్లమున వార్తలు 8.15 హిందీలో వార్తలు 8.30 సత్యనారాయణ భజన్ 8.45 శైలజా మహాబలేశ్వరకర్ ఖయాల్ వరకు 9 పాయం ఇ ఇదీ.

మ॥ 12.30 వాణీ నీడ్ 12.50 మరాటీలో వార్తలు 1 స్త్రీ సంసార్ 1.30 స్త్రీస్వరం 1.50 తెలుగున వా.

సా॥ 5.30 బాలవినోదం 6 ముంజార్ అహమ్మద్ ఖాన్ భుజలి 6.10 స్థానిక ప్రకటనలు 6.15 శైలజామహాబలేశ్వరకర్ ఖయాల్ 6.35 సత్యనారాయణ నీడ్ 6.45 గ్రామసీమ 7 తెలుగున వార్తలు 7.15 గ్రామసీమ, 7.54 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8.15 తమిళ (హిందీ ప్రసంగం), 8.30 మంజూల్ అహమ్మద్ ఖాన్ : భుజలి 8.40 శైలజా మహాబలేశ్వరకర్ : ఖయాల్, 9 ఆంగ్లమున వా॥ 9.15 టి. టి. నీత.

మార్చేరు

మారుపేరు మారుతీక్లబ్ సర్వసభ్య సమావేశము శ్రీ డి. బసిరెడ్డిగారి అధ్యక్షతను జరిగెను. క్లబ్‌ను రిజిష్టరు చేయించుటకు తీర్మానించారు. మారిన పం॥ బకు శ్రీ చిర్ల వెంకటరెడ్డిని అధ్యక్షులుగా, శ్రీ చిర్ల రామిరెడ్డిని ఉపాధ్యక్షులుగా, శ్రీ గాదె శ్రీరాములుని కార్యదర్శిగా, శ్రీ మాదాల శేషయ్య శాస్త్రాయణ, శ్రీ ఇండాడు శ్రీరామమూర్తి, శ్రీ కొత్త పుల్లయ్యగార్లను పథ్యులుగా ఎన్నుకొన్నారు.

చిలకలూరిపేట

హరిజనవాడలో సమాజ కాదిగ్రంథాలయం స్థాపించబడిన సందర్

ప్రకటన

స్వగ్రామంలో తిన్నప్పుడు, పర్టింగ్సు, సూటింగ్సు, ట్రౌజర్సు & ఎంబ్రాయిడరు చీరలు, అమ్మి ప్రతినెలా గ 300/- సంపాదించ గోరువారు కావలి సంప్రదించ ఉచితం.
Lion Fabrics Mills, Ludhiana.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా బోర్డు యాజమాన్యము లోని ప్రాథమిక పాఠశాలలకు కొలతల నిమిత్త 20,000 విలువగల కొయ్య పాయసులు సప్లయి చేయుటకు తేది 16-6-53 వ శుక్రవారం గాని అంతకు ముందు గాని కాయంత్రం 4 గంటల లోపల కృష్ణాజిల్లా బోర్డు ఆఫీసులో సీలు వేయబడ్డ కవరులో పంపగలరు. భర్తీ చేయ విధానము గల టెండరు ఫారములు రు. 2 లు కొట్టించిన దొడల బోర్డు ఆఫీసు లో దొరకును.

(సం.) కాకాని వెంకటరత్నం,
ప్రెసిడెంటు, 4-6-53.
కృష్ణాజిల్లా బోర్డు ఆఫీసు, చిలకలూరి.

ఆంధ్ర జాతీయ కళాశాల!

జనరల్ మెకానిక్సు కోర్సు

అందరు ఆంధ్ర జాతీయ కళాశాలలో జనరల్ మెకానిక్సులో 8 సంవత్సరముల సర్టిఫికెట్ కోర్సు పరీక్షలకు విద్యార్థులను తయారు చేయుటకై ఇండస్ట్రియల్ స్కూలు పడుపులకు నిర్వహింపబడి 1-9-52 లగాయతు శిక్షణ నివ్వబడుచున్నది. కావున అందు చేరదలచిన విద్యార్థులు, 18 నుండి 18 సంవత్సరాలవయస్కులగువారు 1-7-53 లోపున రు. 1-0-0 ప్రవేశ రుసుముతో పాటు దరఖాస్తులు ఈ క్రింద సంతకము చేసినవారికి పంపగలెడు. విద్యావిధానము సూచిక నియమములు ఎ. జె. కె. ఇండస్ట్రియల్ స్కూలు ఆఫీసు, కాలేజీ, బందరులో లభించగలవు. విద్యార్థి అర్హతను పరిశీలించి చేర్చుకొనబడును.

కాశీ నరసింహ మూర్తి,
కరెస్పాండెంటు, బందరు. 20-5-53.

తిరుమల తిరుపతి దేవస్థానం బంగారు, వెండి వగైరా వేలం నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానం కొండలో రాబడిన బంగారు సుమారు 100 తులములు, వెండి సుమారు 45000 తులములు, మరి యితర వస్తువులు 1953-వ సంవత్సరము జూన్ నెల 17 వ తేది బుధవారము పగలు 2 గంటల నుండి ప్రారంభించి అరదినమున్న తర్వాత 12 గంటలవరకుండియు, తిరుమల తిరుపతి దేవస్థానం హుండీ ఆఫీసు, తిరుపతిలో వేలం వేయబడును. వేలములో పాల్గొనే వారు ముందుగా రు. 200/- ల ధరావత్తు కట్టవలయును. వేలం అయిన రెండు రోజుల లోపల పాటల మొత్తమును కట్టించి పాటు పుచ్చుకొనవలయును. పాటు పాటుదారులు వేలపు తీసుకొనవలెడి, పదిరు లాట్లను మరు వేలము చేయించి, అందుచే దేవస్థానమునకు కలిగే నష్టమును క్రమ ప్రకారము అప్పరు పాటుదారు వారు నిష్పత్తి వసూలు చేయబడును. మిగతా విషయములు తెలియగోరువారు తిరుమల తిరుపతి దేవస్థానం హుండీ ఆఫీసు లో విదితముగా తెలుసుకొనవచ్చును.

తిరుపతి, 2-6-1953. } (సం) వీ. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కవిరాజ్ గారికి ఆంధ్ర దేశ స్వాగతం

కవిరాజ్ పండిత్ దుర్గాదత్త శర్మ. వైద్య శాస్త్రం, ప్రపంచ ప్రఖ్యాత కొవడం "నవ రత్న కల్ప" కవి పెట్టినవారు, ఢిల్లీ, నాగపూరు, మద్రాసు, బెంగుళూరు, ఎర్నాకులం, మదురై, కోయంబత్తూరు, కలకత్తా ప్రతినెల విచ్చేయుచూ, యిపుడు

విజయవాడ వచ్చుచున్నారు.

ఆంధ్రకు ప్రముఖ పట్టణమైన విజయవాడలో మిరజుల నిరకాలవాంత నివసరించి ప్రతినెల్లో 10 నుండి 12 వరకు మకాం చేయగలరు. కార్యక్రమం మార్పులు చెందకుండుటకై వీరు దినవారములో వెళ్లవలుదురు. వీరితో స్వయముగా ఉ. 8 నుండి మ. 12-30 వరకు సా. 4 నుండి రా. 7 వరకు

కెల్కరు హోటల్,
సుమతి బిల్డింగ్సు,
గాంధీనగర్, విజయవాడ 2.
ఫోను: 286, పద్ద సంప్రదించండి.

"నవరత్నకల్ప" వాడండి.

దిగువ జబ్బులకు విశిష్టమైన చికిత్స

గుండె జబ్బులు	ఉన్మాదము
పిరుదుల కలహీనత	మూర్ఛ
రక్త విషములకు	అరుచి, అంగ సంబంధ వ్యాధి ఉన్మాదము

ఇది ఆరోగ్యమును తిరిగి చేకూర్చు అద్భుతమైన కొవడం. ఇట్టి కొవదముల్లో ఇది ఒక్కటే ప్రసిద్ధమైనది. దిగువ అడ్రసు నుండి వివరాలు ఉచితంగా పొందండి.

Manager
NAVRATNA KALPA PHARMACY
Ullundur City (India)
Grams 'Navratna' Phone. 401

గమనిక: 1953 జూలై నెలనుండి ప్రతినెల 7, 8, 9 తేదీలలో కవిరాజ్ గారు హైదరాబాదు విచ్చేయుదురు.

సింధ్రీలో సూపర్ ఫాస్ఫేట్ ఫాక్టరీ స్థాపన

పరపతి సంఘాలద్వారా రయితులకు ఎరువుల సప్లయి

పాట్నా, జూన్ 7. బిహార్ లో ప్రభుత్వరంగంలో ఒక సూపర్ ఫాస్ఫేట్ ఫాక్టరీ దగ్గరగా రాష్ట్రీయ ప్రభుత్వం వారు ఏర్పాటు చేయనైన సూపర్ ఫాస్ఫేట్ ఫాక్టరీని 70 లక్షల రూపాయల ఖర్చుతో స్థాపిస్తున్నారని బీహార్ వ్యవసాయ శాఖమంత్రి డాక్టర్ అనుగ్రహ నారాయణసింగ్ నేడు యిక్కడి ప్రకటించారు. ఈ ఫాక్టరీ వచ్చే పంటత్సరం ఉత్పత్తి ప్రారంభిస్తుంది. రోజుకు 240 టన్నుల సూపర్ ఫాస్ఫేటును తయారు చేస్తుంది. ఈ ఎరువు బీహారు కంటికి కొంతకాలంవరకు సరిపోతుంది.

ఎరువుల హెచ్చుగా ఉపయోగించి ఉత్పత్తి హెచ్చించడానికి రాష్ట్రీయ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి ప్రకటించారు.

పరపతి సంఘాలద్వారానూ, అవసరమైనప్పుడు స్వల్ప వాయిదా ఋణాల ద్వారానూ రాష్ట్రీయ ప్రభుత్వం రయితులకు ఎరువుల సప్లయి చేస్తుందని నిన్నగాక తెలిపారు.

సహకార పద్ధతిపై మందుల ఫ్యాక్టరీ

కెనిలూర్, జూన్ 7. కాణీ జిల్లా లో త్రిచూరు దగ్గర ఒక ఫార్మసీ, సహకార పద్ధతులను అనుసరించి స్థాపిస్తారని తెలుస్తున్నది ఉత్తర ప్రదేశ్ లో యిటీ ఫాక్టరీ మరొకటి లేదు.

కొచిన్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ పని వారికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 1,50,000 రూపాయలు అప్పిచ్చింది ఈ ఫాక్టరీ కొచిలిన పరికరాలకు ఉద్రవ్యాన్ని వినియోగిస్తారు. పూనూరు కొండలలో విస్తారంగా దొరికే ఔషధములు ఆలోపతిక్, ఆయుర్వేద ఔషధాల ఉత్పత్తికి ఉపయోగ పడతాయి.

"చిన్న పరిశ్రమలను ప్రోత్సహించాలి"

పార్లమెంటు సభ్యుడు శ్రీ రాఘవచారి సూచన

హిందూపురం, జూన్ 4: గత రాత్రి బస్ స్టాండుబద్ద పట్టణ ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యర్యాన బహిరంగ సభ జరిగినది. శ్రీ టి. వి. శ్రీనివాస రెడ్డి అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. యస్. రాఘవాచారి ఉపన్యసిస్తూ పంచవర్ష ప్రణాళికను ప్రజా సహకారం లభించడం లేదనీ ప్రభుత్వం దీనికిగల కారణం తెలుసుకోలేదనీ, శిక్షణ విజ్ఞత నిపుణుల, పెట్టుబడులమీద ఆధారపడి భారీ ప్రణాళికలు అమలు జరపడం అర్థరహితమనీ, చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ప్రోత్సహించి, తక్కువ వ్యయం పెట్టుబడులతో సామాన్య ప్రజల జీవనప్రమాణాన్ని పెంపొందించాలనీ అన్నారు.

శ్రీ రఘువాధరెడ్డి మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళికను తీవ్రంగా విమర్శించారు. శ్రీ వి. డి. నరసింహయ్య పండిత సమర్పణతో సభ ముగిసినది.

పరిశోధనకు ప్రోత్సాహం

12 విద్యార్థి జేతవాలు: బొంబై ప్రభుత్వ మంజూరు

బొంబాయి, జూన్ 4: 1952-54 విద్యా సంవత్సరమునుండి పి. ఎచ్. డి., డి. ఎస్. సి. కోర్సులకు 12 విద్యార్థి జేతవాలను (ఫెల్లోషిప్పులు) బొంబాయి ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ కోర్సులకు చదివే ప్రతి విద్యార్థికి నెలకు 125 రూపాయలు యిస్తారు. 6 ఫెల్లోషిప్పులను బొంబాయి విజ్ఞాన పరిషత్తుకు కేటాయించారు. తిక్కిన అనుభవాలను దరిభాగ్యుడార్ల యోగ్యతనుబట్టి ధరీ చేస్తారు. పోస్టుగ్రాడ్యుయేట్ పరిశోధనను ప్రోత్సహించడానికిగాను ఈ ఫెల్లోషిప్పులను ప్రభుత్వం వారు మంజూరు చేశారు.

హైదరాబాద్ లో ధరల పెరుగుదల

వస్తువుల ఎగుమతులను ఆపివేయాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 8: నూనెలు, పప్పుధాన్యాలు, మిరపకాయలు, చింతపండు, ఉల్లిపాయలు వగైరా పదునలధరలు సంస్థానంలో విపరీతంగా పెరిగిపోయాయనీ, ఆ పెరుగుదల నూటికిమారుకి నాన్నా మించిపోయిందనీ, సంస్థానావసరాలకు సరిపడా మిగల్పకుండా ఈ పదునులను విచక్షణారహితంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడమే ఈ ధరల పెరుగుదలకు ముఖ్య కారణమనీ, ఈ పరిస్థితిని తప్పించడానికి సంస్థానప్రభుత్వంవారు తక్షణ మే తగిన చర్యలు తీసుకోవాలనీ కార్మిక సభలో ఒక ప్రతిపాదన యిచ్చారు. పీపుల్స్ పార్టీ ప్రధాన, పంచాయితీ కార్యదర్శులు కె. ఎల్. నరసింహమ్, యం. బుల్బుల్ మాట్లాడుతూ పెరిగిన విజ్ఞప్తి చేశారు.

సౌరాష్ట్ర నగరంలో తెలుగు పాఠశాల

శ్రీచంద్రమౌళి గారిచే ప్రారంభోత్సవం

ముదిగొను, జూన్ 9 నిన్న కోడం బక్కంలోని సౌరాష్ట్రనగరంలో శ్రీ బాలకృష్ణ ఎలిమెంటరీ స్కూలు ప్రారంభోత్సవం జరిగింది. తెలుగు పిల్లల చదువుకోసం ఏర్పడిన ఈ స్కూలుకు మాజీ స్థానిక పాలనమంత్రి శ్రీ కళ్లూరి చంద్రమౌళిగారు ప్రారంభోత్సవం చేశారు. సభకు ప్రముఖుడు స్థానిక పాలనమంత్రి శ్రీ బాయకంటి శంకరరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎన్. రంగాచారిగారు వ్యాగోలు మిచ్చి మీరిస్థితులలో ఈ స్కూలును ఏర్పాటు చేయవలసి వచ్చిందని చెప్పారు. నగరంలోని తెలుగు పిల్లలచదువుకు ఇల్లాంటి స్కూళ్లు ఎన్నో కావలసి వుంటాయని అన్నారు.

శ్రీచంద్రమౌళిగారు స్కూలును ప్రారంభిస్తూ పేదు విద్యాభివృద్ధి కావాలని, అవిద్య తొలగాలని అంటు న్నాము. విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయవలసిన కృషి చేస్తూ నేవుంది కాని అది చాలదు. వ్యక్తిగత కృషికూడా అవసరం అని అన్నారు.

"పిలలకు చదువు మాతృభాషలో జరగాలి అప్పుడుగాని ప్రయోజనం కనబడదు కనుక నగరంలోని తెలుగు వారు స్కూలును పోషించి వృద్ధి చేయాలి" అనికూడ చెప్పారు.

స్కూలును ఏర్పాటు చేసినందుకు యాజమాన్యమును అభినందించి శ్రీ శంకరరెడ్డి గారు ఇంకా ఇల్లా చెప్పారు:-"దేనదిగా భాషాభివృద్ధి అవుతున్న ఈ నగరంలో వివిధప్రాంతాలు చెందిన వారి పిలల చదువుకు సౌకర్యాలు వుండితీరాలి. పిలలకు బోధన మాతృభాషలో జరగాలి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినా నగరంలోని తెలుగువారు ఇక్కడే చాలమంది వుంటారు. కనుక తెలుగు స్కూళ్ళు చాల అవసరం. తెలుగుభాషాభివృద్ధికి కృషి చేయాలని" అన్నారు.

శ్రీ వి. కృష్ణారాయణగారు కూడ మాట్లాడారు.

కృతిమ పట్టునూలు దిగుమతి

భారతప్రభుత్వ నిర్ణయము

న్యూఢిల్లీ, జూన్ 8: 1953 జూలై-డిసెంబరు కాలంలో కోటా పద్ధతి మనుసరించి కృత్రిమ పట్టునూలు దిగుమతిని అనుమతించ భారతప్రభుత్వం నిశ్చయించింది.

ఈ వ్యాపారంలో కిరపడిన వర్తకులకు 100 కి 20 వంతుల కోటా లేదా జాబితా అత్యధికంగా దిగుమతి చేసుకున్న సంవత్సరపు మూలలో సగం దిగుమతి చేసుకోడానికి లైసెన్సులు యిస్తారు.

సూర్కెటులో కృత్రిమ పట్టునూలు తక్కువగా వున్నదని జూలై-డిసెంబరు కాలంలో దిగుమతి లైసెన్సులకు దరఖాస్తులు వెంటనే పెట్టడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

కృత్రిమ పట్టునూలు దిగుమతి విషయమై తిమ విధానాన్ని వివరంగా తెలిపే బహిరంగ నోటీసును ప్రత్యేకంగా జారీచేస్తున్నారని ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

శ్యామల్ దాస్ గాంధి మరణం

సుప్రసిద్ధ పత్రికా రచయిత

బొంబయి, జూన్ 8: భారత సుజనాతీ దైనిక పత్రిక 'వందేమాతరం' యజమాని-సంపాదకుడు అయిన శ్యామల్ దాస్ లక్ష్మీదాస్ గాంధి నేటిరాత్రి 9 గంటలవేళ కాన్సర్ రోగం వల్ల మరణించారు.

హాయంకాలం అయిన ఒక సభకు అధ్యక్షత వహించారు. ఆరోగ్యంగా వున్నట్లే కనబడ్డారు. రాత్రి 8 గంటలకు ఆఫీసులో రొమ్ములో నొప్పిగా వున్నదని అన్నారు. వెంటనే ఇంటికి తీసుకుని వెళ్ళారు 9 గంటలు దాటేసరికంతా సేపటికి అయిన మరణించారు

గాంధిమహాత్ముని పోదర పుత్రుడైన శ్యామల్ దాస్ లక్ష్మీదాస్ గాంధి 1925 సంవత్సరం నుంచి అనేక సుజనాతీ పత్రికలకు సంపాదకుడుగా వున్నారు. 1940 సంవత్సరములో 'వందేమాతరం' అనే పత్రికను స్వయంగా స్థాపించారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయమున ఇతర జాతీయ పత్రికలతో పాటు ఈ పత్రికను మూడు మాసాలు ఆపివేశారు.

1947 సంవత్సరములో జునాగఢ్ సమస్యకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమమును బయలు దేరదీశారు. నవాబు పాకిస్థానకు పారిపోయిన తరువాతి జునాగఢ్ తాత్కాలిక ప్రభుత్వానికి అధినేత అయినాడు. జునాగఢ్ సౌరాష్ట్ర సంవత్సరములో కలిసిపోయిన తరువాత 1947 సంవత్సరములో ఆయన రెవిన్యూ మంత్రి అయ్యాడు. 1949 సంవత్సరము ఉద్యోగంలో వున్నారు. తరువాత మంత్రి పదవికి రాజీనామా యిచ్చి తిరిగి వందేమాతరం పత్రిక సంపాదకత్వమును స్వీకరించారు. గత ఎన్నికలలో కాంగ్రెసు పరిపాలన రంగమును స్థాపించారు. రెండు నియోజక వర్గాలనుండి ఎన్నికలో పోటీచేసి పోడి పోయారు.

వీరికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

కాశ్మీరుకు ఆంధ్ర సత్యాగ్రహులు

ఢిల్లీకి 7 గురు ప్రయాణం

(స్వకీయ విలేకరి)

గుంటూరు, జూన్ 7: గుంటూరు జిల్లా భారతీయ జనసంఘము అధ్యర్యాన ఈ నెల ఉదయం కాశ్మీరు సత్యాగ్రహంలో పాల్గొనుటకు శ్రీ జి. వి. ఎల్. నరసింహారావు (జాయకుడు) పి. రాధాకృష్ణమూర్తి, భువనగిరి నరసింహమూర్తి గారలు ఢిల్లీకి బయలు దేరారు. మరికొల్లురు శ్రీ ఎన్. గోపాలరావు (వందిగాను) శ్రీ మురారిరావు, ఎం. కృష్ణమూర్తి, కారంగ పాటి రావుగారలు (విజయవాడ) వీరిని విజయవాడలో కలుసుకొని మొత్తం జట్టు 7 గురు నేలుపుదయం ఢిల్లీకి పయనమవుతారు.

జనసంఘ సభ్యులు చాలమంది పేరు నుకు వచ్చి "శ్యాంప్రసాద్ ముఖర్జీని విడుదల చెయ్యాలి, కాశ్మీరు భారతి దేశంలో విలీనం కావాలని" నినాదాలు చేస్తూ సత్యాగ్రహులకు జేజేలు పలుకుతూ వీడ్కోలు పంపించారు. గుంటూరుజిల్లా భారతీయ జనసంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె. బసివిరెడ్డిగారు స్టేషనుదాకా హాజరయి సత్యాగ్రహుల శౌర్యమును అభినందించారు.

ప్రజాసోషలిస్టు పార్టీ సమావేశం

700 ప్రతినిధులకు ఆహ్వానము

బొంబాయి, జూన్ 8: ప్రజాసోషలిస్టు పార్టీ ప్రత్యేక సమావేశం ముగ్గురు ప్రతినిధులతో చేటాలలో జూన్ 14 నుండి 18 వరకు జరుగుతుంది అచార్య కృపాలనీ అధ్యక్షతన సమావేశాలు జరుగుతాయి. కేంద్రపాలిత రాజ్యాల పక్షములు, రాష్ట్రీయ, ప్రాంతీయ కార్యవిభాగాల సభ్యులు, వివిధరాష్ట్రాలలో కర్షక, కేడీ యూనియన్లకు యువజనుల కార్యకలాపాలకు సంఘటితమవుతున్నారు ఈ సభలో ప్రతినిధులు గావుంటారు. ప్రతి రాష్ట్రం నుంచి ముగ్గురు. స్త్రీలు కూడా ప్రతినిధులు గావస్తారు మొత్తం 700 మంది ప్రతినిధులను ఆహ్వానించారు. ఆచార్యకృపాలనీ ఉపన్యాసంతో సభ ప్రారంభమవుతుంది. తిరువాతి పార్టీ కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. ఈ నివేదిక పై రెండు రోజులు చర్చ జరుగుతుంది. 17 తేదీన సభ వివిధవర్గాలుగా విడుతుంది ఈ వివరాలు కార్యక్రమం పట్టికలలో అంశాలపై నివేదికలు, తీర్మానాలు నిర్వచిస్తారు. ఆఖరు రోజున సభ వారు ఈ నివేదికలను, తీర్మానాలను ఆమోదిస్తారు.

పేరుమోగిన దొంగ మరణం

పోలీసుల తుపాకీదెబ్బ ఫలితంగా

ఇందరు, జూన్ 4: పూనుగుడాని ప్రసిద్ధి కెక్కిన జిల్లా క్రిమినల్ పూర్ణారెడ్డి వీరారెడ్డి అనునతడు లోగడ నూజివీడు ఎస్ బి పోలీసులుండి తప్పించుకొని పోయినవాడు వ్యవసాయములో పుట్టాడని తెలిసి పూనుగుపోలీసులు పట్టుకొనబోగా 2 వ తేదీన కృష్ణానదిలో పారిపోవ ప్రయత్నించిన సందర్భంలో పోలీసువారు తుపాకీ ప్రేల్చిరి. తుపాకీదెబ్బకు పడిపోగా పూనుగు పోలీసువారు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చారు. నిన్నటి రోజున ఆపరేషన్ చేసిన తర్వాత వీరారెడ్డి చనిపోయెను. బందరు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు యం. బి. యుర్జీ పూనుగు సబ్ ఇన్స్పెక్టరుగార్లు కేసు పంచాయితీకి హాజరైనారు.

ద్రవ్యాపహరణ నేరానికి 6 నెలల శిక్ష

బందరు, జూన్ 6: బందరుజిల్లా పోలీసు పరపతిసంఘం సొమ్ము అపహరించాడనే నేరమునకు బందరు జనరల్ కోర్టువారు పై కేసు విచారణచేసి స్థానిక ఆడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ పి. భాస్కరరావు గారు ముద్దాయి నేరము చేసెనని నమ్మి 6 మాసములు కఠినశిక్ష విధించాలు.

(స్వ వి.)

కందనాతిలో అగ్ని ప్రమాదం

పత్తికొండ జూన్ 6: ఈ గ్రామంలో 1వ తేదీ రాత్రి 18 గడ్డివాములు తగులబడినవనీ, అందులో సుమారు 10 కోతల గ్రాసం కొన్ని జాములు కాలిపోయినవనీ సుమారు రు 8 వేల నష్టం కలిగి వుండవచ్చునీ శ్రీ హెచ్. శ్రీరాములుగారు తెలియజేస్తున్నారు.

ప్రొద్దుటూరులో అగ్నిప్రమాదం

ప్రొద్దుటూరు, జూన్ 6 ఈనెల 5 వ తేదీ రాత్రి 8 గంటలకు సుందరాచార్లువీధిలో 7 గుడిసెలు దగ్ధమైనవి. ఒక్కయింటిలోని ధాన్యం, పొగాకులు 3 వేల విలువ కలిగినవి నష్టమైనది. యిందులో మొత్తం 6 వేల రూపాయల నష్టమని భావింప బడుచున్నది.

(స్వ వి.)

ఎస్సెంబ్లీ స్థానానికి పోటీచేసి పోడి పోయారు.

వీరికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

పంచాయతీ ఎన్నికలు

కిరిపూడి

అధ్యక్షులు- శ్రీ అలూరి వెంకట రాజాగారు, సభ్యులు- పుప్పలపాటి చినశేషయ్య పరిశా చినవెంకయ్య, మేడిపోయిన రామప్పాయి, కారంకి వెంకయ్య, యల్లాప్రగడ వరప్రసాదరావు, పుప్పలపాటి ఏసురత్నంగార్లు ఎన్నికైనారు.

ఉండి

భీమవరం తాలూకా ఉండి మేజరు పంచాయితీబోర్డుకు చెన్నంశెట్టి అదినారాయణగారు పెద్ద పెద్దారిటీతో అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

పేరూరు (అమలాపురం తాలూకా)

శ్రీ గంటి రామగోపాల్- ప్రెసిడెంటుగాను, పచ్చిమాల రాజారావు, బులిశెట్టి నారాయణమూర్తి, గంటి పోలుశేఖర కర్త, పిల్లా నారాయణమూర్తి, అమ్మిశెట్టి భాస్కరమూర్తి, కుమ్మర్ల సత్యనారాయణమూర్తి, కుండుపోతుల వీరన్న, కోలంక సూరన్నగార్లు సభ్యులుగాను ఎన్నికైరి.

లకవరపుకోట (కృష్ణగవరపుకోట తాలూకా)

కృష్ణగవరపుకోట తాలూకా కాకర వరపుకోట పంచాయితీబోర్డు ప్రెసిడెంటు- శ్రీ పంగిడి అప్పాయిలు దొరగారు, మెంబర్లు- శ్రీయుతులు పంగిడి సూర్యనారాయణ, విశ్వనాథ అప్పలస్వామి, అల్లం నాగన్న, కాపు జారాయణస్వామి, కరెడ్ల రామయ్య, కర్రి సన్యాసులు, కర్రిశెట్టి యిన్నికైనారు.

గురజాల

అధ్యక్షులు- శ్రీ యెనుముల రామిరెడ్డి, మెంబర్లు- శ్రీ చింతలపల్లి గోపాలకృష్ణయ్య, గోపవరపు జాపరయ్య, పయ్యావుల కుట్టయ్య, కోటు మల్లయ్య, కేదా వెంకటేశ్వర్లు, బిల్లా భాస్కరావు, ఇందుమూరి వెంకటేశ్వర్లు, కోటు బలరామయ్య, పేరుపోగు యోహాన్, వి. చిన నరసింహం.

ఆత్కూరు

ప్రెసిడెంటు- శ్రీ అలూరి వెంకటరత్నం, మెంబర్లు- శ్రీ కొడాలి ధనకోటి సూర్య ప్రకాశరావు, అన్నెరావు రావు, విరుకొండ వేలాయ, ఆత్కూరు వెంకటేశ్వరరావు, గోరిజాల కేశరావు, గూడవల్లి రామకోటయ్య, బోయ ప్రభుదాసుగార్లు.

వేట్లపాలెం (శాకినాడ తాలూకా)

అధ్యక్షులు- కొండపల్లి పోమయ్య, సభ్యులు- కొండపల్లి కృష్ణమూర్తి, కొండపల్లి కాకు కృష్ణ, కొండపల్లి రామారావు, కొండపల్లి ఎరకయ్య, పిల్లికొండ యోహాన్, యంత్రపు పత్తిరాజు, పదుల్లి పత్తిరాజు, మాచిన కన్నయ్య.

శ్వేతానగరం

కాకినాడ పంచాయితీబోర్డుకు శ్రీ ఈ. సుబ్రహ్మణ్యం రెడ్డిగారిని ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

కొల్లూరు మేజరు పంచాయతీ ఎన్నికల ఫలితాలు

తెనాలి, జూన్ 5: కొల్లూరు మేజరు పంచాయతీ ఎన్నికలు నిన్న 28 న జరిగినవి. అధ్యక్షులు. గుమ్మడి నరసయ్యగారు. సభ్యులు. ఈమనిశెట్ల దుర్గయ్య, కోగంటి రత్తయ్య. కందెపు నరసింహం, జనస్వామి కాను మంతిరావు, కోగంటి సుబ్బారావు, గుమ్మడి వెంకటకృష్ణరావు. పొట్లూరి ఆదిశేషయ్య, పడమట సుబ్బారావు, జనస్వామి శ్రీ రాములు, వి. అంజయ్య, వాగోలు బసవయ్యగార్లు

వెలగపల్లి తాడేపల్లి గూడెం తాలూకా

వెలగపల్లి పంచాయితీబోర్డు అధ్యక్షులుగా శ్రీ జాపల్లి వెంకట్రామయ్యగారు, సభ్యులుగా జాపల్లి బుచ్చయ్య, పేడినరపు భాస్కరరావు, జాపరి నారయ్య, పేడినరపు కృష్ణారావు, యర్రం కేట్టయ్యగార్లు ఏకగ్రీవంగా యెన్నికైరి.

పెదతాడేపల్లి తాడేపల్లి గూడెం తాలూకా

పెదతాడేపల్లి పంచాయితీబోర్డు అధ్యక్షులుగా శ్రీ అలపాటి లక్ష్మన్న చౌదరిగారు, సభ్యులుగా పరిమి వెంకన్న, పసుమర్తి గంగయ్య, అలపాటి పెదవెంకటస్వామి, చొప్పాడి రామమూర్తి, బాణిగ వెంకన్న, బంగి వెంకన్న, వాకలపూడి జారాయుడుగార్లు యేకగ్రీవంగాయెన్నికైరి.

అన్నవరం

అధ్యక్షులు శ్రీ పిల్లి శేషరత్నంగారు. సభ్యులు జన్ను అప్పయ్య ఏమినేని అంకాలు పాకుర్తి వెంకటేశ్వర్లు కొరుమంచి వెంకయ్య, పొట్టిబోటయ్య, పేపళ్ళ వెంకటరత్నంగార్లు

వరహపురం

అధ్యక్షులు కన్నెగంటి సుబ్బయ్య, సభ్యులు మైనేని పైరాగిశాస్త్రి, అలపాటి అంజయ్య జాగళ వెంకటకృష్ణయ్య జాతుల వెంకటసుబ్బయ్య, యల్లసూటి పెరుగు, ఏసుదాసుగార్లు.

తెలప్రోలు తెనాలి తాలూకా

అధ్యక్షులు- మహబూబ్ ఖాన్ గారు, సభ్యులు- మహబూబ్, సుభాన్ షేక్ అబ్దుల్, మహమ్మద్ ఖాశిం, మహమ్మద్ ఖాశిం, మహమ్మద్ గాలిబ్ గార్లు.

చాకాపారి పాలెం

అధ్యక్షులు- శ్రీ చాకాపారి కాకయ్యగారు, సభ్యులు- కలలోను జాగయ్య, రావినూతల వీర రాఘవయ్య, పరిశా సుందర్నపం, కేలా వెంకటప్పయ్య, కేలుగ వెంకటస్వామిగార్లు.

ఋషికేశం అంధ్ర అశ్రమానికి ప్రముఖుల దాన

ఋషికేశం, జూన్ 8: ఇక్కడ వున్న శ్రీ శ్యామ పద్మిరాజుల పర సర్వతీ ఆంధ్ర ఆశ్రమానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ టి. జగన్నాథ దాసు గారు మే 29 న వచ్చారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పతంజలిశాస్త్రిగారు వారి పత్నీ మణి 81 వ జేదీన వచ్చారు. ఆశ్రమంలో జరుగుతున్న కృషిని అభినందించారు. త్వరలో దక్షిణభారత ఋషి పరంపరాయనుసారంగా నిర్మింపబోవు శ్రీ జేబాలయాల నిర్మాణ విషయంలో తగు సహాయం చేయగలమని అన్నారు.

వెనుకపడిన జాతుల తృతీయ మహాసభ

ఆంధ్ర రాష్ట్రంలోని వెనుకపడిన జాతుల తృతీయ మహాసభ తేదీలు 13, 14 జేదీలలో నెల్లూరులో శ్రీ తులా బందుల జాతేశ్వరరావుగారి అధ్యక్షతన జరుగుతుంది అఖిల భారత విద్యార్థుల జాతుల స్టైలుల కమిషన్ శ్రీ ఎం. ఎల్. శ్రీకాంతగారు మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతారు. శ్రీ కొజవాడి కోటారెడ్డిగారు జండా ప్రతిష్ఠన చేస్తారు.

ఈ మహాసభకాలికి ప్రతినిధి రుసుం రు 3 లు. ప్రతినిధులు ఈ నెల 10 వ తేదీలోపల చిత్తుతిరగ్రామములు పంపవలెనని ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ పల్లపోని జాతేశ్వరరావుగారు తెలుపుచున్నారు.

మీ యొక్క భవిష్యత్తును నమ్మకముతో నిర్ణయించుకోండి



- పాలసీ ఆదాయం రూ 50 లక్షలకు మించదు.
- ఆదులలో ఉన్న జీవితబీమా మనుగడ రూ 10 కోట్లు.
- అస్తులు రూ 2 కోట్లు.
- జీవిత, అగ్ని, మోటారు, నావిక-ఇంకా ఇతర సాధారణ బీమా వ్యాపారము చేయబడును.

ఆంధ్ర
ఇన్సూరెన్సు కంపెనీ లి
మచిలీపట్టణము

బ్రాంచి ఆఫీసు: ఆంధ్ర ఇన్సురెన్సు బిల్డింగ్సు తంబుచెట్టివీధి, మద్రాసు 1.

కాలానికి తగిన ప్రత్యేక కానుక

"పోల్సు" ఎలి పేలింగు, టేబిల్, పెడస్టల్ & కాలమ్ వంకాలు, "MEM" స్విచ్చీలు, స్టార్టర్లు, ఎలెక్ట్రికల్ పరికరాలు, CMA రబ్బర్, పెడర్ ప్రూఫ్ & వి. ఐ. ఆర్. కేబిల్సు. వరసమైన ధరలలో అలభ్యమగును. వివరములకు అర్యం. యస్ & కంపెనీ లిమిటెడ్, బ్రాంచి, నెం. 10/75, పాండ్రు రోడ్డు, విజయవాడ-1.

సౌందర్యమునకు ఆధారము మీ చర్మము

మీ ముఖ సౌందర్యమును కాపాడుకొనండి

పేదిమి మరియు దరి. శేమ మరియు పొడిదనము, ఎండ మరియు దుమ్ము... అందియారో వీటినుండి మీ దర్శమును కాపాడుకొనవలెను. విపరీత శీతోష్ణ స్థితులనుండి మీ ముఖ సౌందర్యమును కాపాడుటకై హిమాలయా బుకే స్నో ప్రత్యేకముగా తయారుచేయబడినది. మీ చర్మమును మృదువుగాను, స్వచ్ఛముగాను నుంచేటందుకై దానిని ప్రతిదినము వాడండి. పొడవును రాసుకొనుటకు ముందర దానిని వాడుటవలన మీరు మిక్కిలి ఇష్టపడుతారు. దాని సువాసనను మీరు మెచ్చుకొంటారు.

Enamelo
HIMALAYA BOUQ

తెనాలిలో కస్తూరిమాత హరిజన బాలికా వసతిగృహ వార్షికోత్సవ సందర్భమైన సమావేశం. మేనేజరు ఆళ్ళ రామకోటయ్యగారిని, హాస్టలు విద్యార్థినులను, తదితరులను ఇందులో చూడవచ్చు.



తెనాలిలో జరిగిన 17 వ ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల వార్షిక మహాసభలో పాల్గొన్న మహాజన సముదాయం.



కెలంగి గ్రామప్రజలు స్వయంగా 45,000 రూ. లు ఖర్చుపెట్టి బోర్డు హైస్కూలుకు కట్టించి యిచ్చిన భవనాలలో ఒకటి.

అఖిలభారతీయ అధ్యక్షులు అవుల గోపాలకృష్ణమూర్తిగారు ఉపన్యసిస్తున్న దృశ్యము.



తెనాలి తాలూకా మోదుకూరు మేజరు పంచాయతీబోర్డుకు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన సందర్భంలో ముత్యాలరెడ్డిగారికి, తదితర సభ్యులకు మోదుకూరు పౌరులు సన్మానం చేసినప్పటి సమావేశం.

తెనాలిలో 17 వ ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల వార్షిక మహాసభను ప్రారంభిస్తూ ఉపన్యసిస్తున్న గౌ॥ శ్రీ మూణిక్యవేలువాయకర్ గారు అనువాదకులు రామచంద్రుని వెంకటప్పగారు.

క్రీడారంగం:

స్త్రీల 800 మీటర్లపరుగులో కొత్తప్రపంచరికార్డు

జావెలిన్ త్రోలోకూడా కొత్తరికార్డు: ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ తొలిరౌండ్లపోటీలో కర్నూలుగెలుపు

లండన్, జూన్ 7: ప్రపంచంలో స్త్రీల 800 మీటర్ల పరుగుపందెంలో కొత్త ప్రపంచరికార్డు స్థాపించబడ్డదని టాస్ వార్తాసంస్థ తెలుపుతున్నది. ప్రస్తుత ప్రపంచరికార్డును (2 ని. 8.5 సె.) స్థాపించిన సోవియట్ ప్రతినిధి నీనా ఓకొరొంకో-పెత్నొవాయే ఈ వేళ జరిగిన అఖిల సోవియట్ క్రీడా సమావేశంలో 2 ని. 8.2 సెకండ్లలో ఆ దూరాన్ని పరుగెత్తి ఈ కొత్త రికార్డును స్థాపించింది. పాత రికార్డును 1952 జూన్‌లో కీవ్ నగరంలో స్థాపించింది.

జావెలిన్ త్రోలో జబోవెక్ సతి కొత్త రికార్డు

హెల్సింకీ ఒలింపిక్స్‌లో జావెలిన్ త్రో పోటీలలో కొత్త రికార్డును (50.47 మీటర్లు) స్థాపించిన ఒలింపిక్ వ్యాయామ కోవిదురాలు డానా జాటోపెక్ నేడు యాబ్లొనెక్ అనే చోట జరిగిన పోటీలలో జావెలిన్‌ను 50.57 మీటర్ల దూరానికి (165 అ 11 అం) విసిరి కొత్త ప్రపంచ రికార్డును స్థాపించింది.

110 గంటలు నిర్విరామంగా సైకిల్ స్వారి

కొయంబత్తూరు, జూన్ 7: వాలుగు రోజుల కిందట సైకిలు ఎక్కి నిన్న రాత్రి వరకూ మొత్తం 110 గంటల పాటు తెరిపి లేకుండా సైకిలు తొక్కి అపూర్వమయిన ప్రతిభను హైదర్ అలీ ఇక్కడి ప్రదర్శించాడు. ఇంత క్రమపడిన తరువాతి కూడా అతనేమంత అలిసినట్లు కనిపించలేదు. జనం విపరీతంగా వచ్చి అతడి శక్తిని చూసి ఆశ్చర్యపడ్డారు. 8 వేల రూపాయలరొక్కం, 30 కప్పులు, 50 పెడల్స్ బహుమానాలు వాగ్దానం చేయబడ్డవి.

హాంప్‌షైర్‌పై ఆస్ట్రేలియా గెలుపు

సౌతాంప్టన్, జూన్ 8: ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు నేడు బ్రిటిషు పర్యటనలో మరొక విజయాన్ని సాధించింది. హాంప్‌షైర్ జట్టును 2 వ రోజు ఆటలోనే 168 పరుగులతో ఓడించింది.

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్—268, హాంప్‌షైర్ మొదటి ఇన్నింగ్స్ 181, ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ 169 (5 వికెట్లకు డిక్లేర్), హాంప్‌షైర్ రెండవ ఇన్నింగ్స్ 148.

బ్రిటిష్ టెన్నిస్‌లో కృష్ణన్ ఓటమి

లెక్సహాం (కెంట్), జూన్ 8: నేడిక్కడ కెంట్‌లాన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలో నే భారత జాతీయరన్ చాంపియన్ ఆర్. కృష్ణన్ అమెరికన్ ప్రతినిధి హెచ్. స్టూవర్ట్ చేత ఓడించబడ్డాడు. (6-8, 6-1) భారత ప్రతినిధి సతీష్ కుమార్ తొలిరౌండులోనే కె. లాబర్ (బ్రిటన్)ను ఓడించాడు.

ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ పోటీలలో కర్నూలు గెలుపు

మద్రాసు, జూన్ 8: ఇక్కడ జరుగుతున్న 6 వ ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటు పోటీలలో నేటి సాయంత్రం స్టేడియంలో జరిగిన రెండవ రౌండు పోటీలో కర్నూలు ఫుట్‌బాల్ ఎసోసియేషన్ జట్టు మైలాపూర్ ఫుట్‌బాల్ క్లబ్‌ను ఒక ఒక గోలుచేసి ఓడించింది. మొదట కర్నూలు జట్టు ఏమంత చెప్పుకోతగ్గట్టుగా ఆడలేదు కాని, తరవాతి మాత్రం మంచి ఆటను ప్రదర్శించింది విరామవేళ అయిన 10 నిమిషాలకు ఇక్బాల్ అహమద్ కర్నూలు తరఫున గోలు చేశాడు.

మద్రాసు చతురంగం

నేడిక్కడ ఎస్. ఐ. ఎ. ఎ. లో జరిగిన ద్వితీయ మద్రాసురాష్ట్ర చతురంగ చాంపియన్‌షిప్ 6 వ రౌండు పోటీలలో జి. ఎస్. దీక్షిత్ కె. వి. నీలకంఠన్‌ను ఓడించాడు.

ఒ. ఎల్. వి. రాజారాం వారాయణ శిర్మనూ, డి. ఆర్. జయరామన్, ఎస్. నారాయణ శిర్మనూ, జె. ఆర్. కృష్ణమూర్తి ఎస్. ఆర్. జగన్నాథన్‌నూ, ఓ ఎమ్. వి. రాజారాం టి. ఆర్. జయరామన్‌నూ ఓడించారు.

ఎవరెస్టుపై భారతపతాకప్రతిష్ఠ ధృవపడ్డది

ఖాట్మండూ, జూన్ 8: మే నెల 29 వ తేదీన టెన్సింగ్ నోర్కే, ఎడ్మండ్ హిలరీలు ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కినప్పుడు అక్కడ భారతపతాకం కూడా ప్రతిష్ఠించబడినదని బ్రిటిష్ రాయబారి కార్యాలయోద్యోగి ఒకరు నేడు ధృవపరిచారు. బ్రిటిష్ జట్టు నాయకుడు కర్నల్ కాంట్ భారతీయ తాత్కాలిక ప్రధానికి కృతజ్ఞతను తెలుపుతూ పంపిన సందేశంలో "శిఖరాగ్రానికి భారతపతాకం తీసుకుని వెళ్ళబడ్డదని మీకు తెలుపుతున్నాను" అని తెలియజేశారు.

భారతీయ విమానదళానికి చెందిన విమానం ఒకటి ఎవరెస్ట్ శిఖరం పైన ఎగిరి ఫోటోలు తీసుకున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రరాష్ట్ర చెడుగుడు పోటీ ఫలితాలు

తెనాలి, జూన్ 6: మే నెల 31-వ తేదీనుంచి జూన్ 4-వ తేదీవరకు ఇక్కడికి 8 మైళ్ళ దూరంలోఉన్న చావావారి పాలెంలో ఆంధ్రరాష్ట్ర చెడుగుడు పోటీలు జరిగినవి. 25 జట్లు ఎక్కువగా గుంటూరు, కృష్ణాజిల్లాలవి పాల్గొన్నవి.

8-వ తేదీన జరిగిన సెమిఫైనల్సులో చిట్టూరు (కృష్ణా) విశాలాంధ్ర టీం మూల్పూరు (తెనాలి తా॥) జట్టునూ, ఎం. ఎస్. బి. శాస్త్రి మెమోరియల్ జట్టు (తెనాలి) అనుమర్లపూడి జట్టునూ ఓడించినవి.

4 వ తేదీన జరిగిన ఫైనల్సులో శాస్త్రి మెమోరియల్ జట్టు విశాలాంధ్ర జట్టును 6 పాయింట్ల తేడాతో (14-8) ఓడించింది.

విన్నర్స్‌కూ, రన్నర్సుకూ వ్యక్తిగతంగా కప్పులు బహూకరించబడ్డవి.

శాస్త్రి మెమోరియల్ జట్టు—టి. అవధాని (మద్రాసు రామ్ జట్టు నాయకుడు), ఎం. బసవపున్నయ్య, ఎ. సురపయ్య, కె. బాపనయ్య, కె. శాంబశివరావు, కె. గోపాలరావు, చిట్టూరు విశాలాంధ్ర జట్టు—పి. జగన్నాథరావు, కె. రామకృష్ణ, జి. దశరథరామయ్య, జి. ప్రసాదరావు, జి. శేషగిరిరావు, జి. నారాయణమూర్తి.

(స్వ. వి.)

ఆంధ్ర బాలానందసంఘము వేసవి ఆటల పోటీలు

ఆంధ్ర బాలానంద సంఘమువారి యాజమాన్యమున జరుగుచున్న వేసవి ఆటల పోటీలలో శనివారం జూన్ 6వ తేదీని, పరుగువాకం, కిల్పాక్, అంబత్తూరు, చెట్‌పట్, ఎగ్మూరు, జి. టి. పెరంబూరు బాలబాలికలకు పర్ము తయ్య చెట్టియార్ హైస్కూలు ఆవరణలో పోటీలు జరిగినవి. పోటీలలో సుమారు వందమంది బాలబాలికలు పాల్గొన్నారు. వీరిలో గెలిచినవారు ఫైనల్సుకు ఎన్నుకొనబడినారు.

తిరిగి 18 వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు మైలాపూరు, అడయారు, ట్రిప్లికేను, రాయపేట, బీచ్ రోడ్డు బాలబాలికలకు గోకాలపురం కార్పొరేషన్ ఆటస్థలమునందు (లాయిడ్సు రోడ్డుదగ్గర) పోటీలు జరుగును. పోటీలకు ప్రవేశరుసుము లేదు. పోటీలలో బాలానంద సంఘసభ్యులు మాత్రమే పాల్గొనవలెను. పోటీలు చూచుటకు పిల్లలూ, పెద్దలూ కూడ రావచ్చును.

భీమవరంలో ధరల పెరుగుదల

భీమవరం, జూన్ 6: ఈ పట్టణంలో నిత్య అవసర వస్తువులుగా పరిగణించే బెల్లం, చింతపండు, మిర్చి, కందులు, మినుములు, నూనె వగైరా అన్ని వస్తువులకు ధరలు పరస్పరానికి సమం పెరిగాయి. అప్పుడప్పుడు వాటి ఎగుబడియ్యం, పసుపు వగైరాకూడా రెండు రెట్లు పెరిగినవి. ఈ క్లిష్టపరిస్థితులలో ధాన్యాల ధరలేకాక ఈ రస వస్తువులు కూడ ధరలు పెరుగుటవల్ల సామాన్య కుటుంబీకులు క్రేంచడం దుర్లభంగా ఉంది. దీనికి ముఖ్య కారణం పంటలు తక్కువ పండుటవలన పరుకులు నిలువ వేసి దాచడంవల్లనూ, అన్ని వస్తువులకూ బాహాటంగా రవాణా నిచ్చినందున పై ప్రాంతాలకు ఎగుమతి అయిపోవుచున్నందునను ఈ పరిస్థితు లేర్పడినవని, దీనివల్ల ఎగుమతి దారులకు, నిలువ వేసేవారికి లాభాలు వస్తవని ఈ విధంగా జరుగుతున్నదని స్థానిక వర్తక ప్రముఖులు కొంతమంది అంటున్నారు

పనులులేని వ్యవసాయ కూలీలకు కూడా గంజి

ప్రొద్దుటూరు, జూన్ 6: జిల్లాలోని క్షామ పరిస్థితులు సమీక్షిస్తూ, గంజి కేంద్రముల సంఖ్య హెచ్చింపవలయునని, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు తాలూకాలలో ఒక్క చేనేత కార్మికులకేగాక పనులులేని వ్యవసాయ కూలీలకు కూడ గంజి కేంద్రములలో గంజి పోయవలయునని, జిల్లా అధికారులు పనిపాటలు లేనివారి పరిస్థితి గమనించి, అటువంటివారికి కూడ గంజి కేంద్రములలో గంజిపోయవలయునని అభ్యర్థించుతూ నిన్న జరిగిన జిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ సమావేశంలో తీర్మానించారు. శ్రీ బి. రామశాస్త్రి అధ్యక్షతన సమావేశంలో పార్టీ సమస్యలపై మరికొన్ని తీర్మానాలు ఆమోదించారు.

చీరాల బిల్లు కలెక్టరుపై దౌర్జన్యం

చీరాల, జూన్ 6: ఈ మున్సిపాలిటికి చెందిన బిల్లు కలెక్టరు షేక్ జానీ సాహెబ్‌ను 6 వ వార్డు కౌంసిలరుడు కృష్ణయ్య అను వతడు కొట్టాడని కమీషనర్ వద్దనుంచి పోలీసువారు కృష్ణయ్యను అరెస్టు చేశారు. ఆ తరువాత కృష్ణయ్యను జామీను మీద విడుదల చేశారు

ప్రపంచ కథానికల పోటీ జూలై 31 తేదీ వరకూ వ్యవధి

ప్రపంచ కథానికల పోటీలో పాల్గొనదలచినవారు, తమ కథలను జూన్ 30 వ తేదీలోగా పంపాలని లోగడ ప్రకటించివున్నాం మరికొంత అవకాశం యిస్తిందవలసినదిగా పలుప్రాంతాల కథకులు కోరటంచేత, యీ గడువును జూలై నెలాఖరు వరకూ పొడిగించడమైంది కథలు జూలై 31 లోగా మా కార్యాలయానికి చేరాలి దరిమిలా చేరే కథలు పోటీకి అంగీకరించబడవు

—సంపాదకుడు

1895 నుంచి ఫోన్ • 2250

సురజ్‌మల్స్

"శ్రేష్ఠమైన వజ్రములు"

గ్యారంటీ ఇవ్వబడిన

బంగారు & వెండి వస్తువులు

313, ఎస్ప్లనేడ్, మద్రాసు

తంతి • 'MORALITY'.

రెక్సోనాలోని కేడిల్‌తో ఈ అద్భుతమైన మార్పును మీరు తెచ్చుకొంటారు

కేడిల్‌తోగూడిన రెక్సోనా సబ్బును ప్రతిదినము వాడండి. అది దినదినము మీ చర్మమునకు క్రొత్త ఆరోగ్యమును, క్రొత్త మనోహరత్వమును తెచ్చును.

రెక్సోనా

ఇది ఒక్కటే కేడిల్‌తోగూడిన సబ్బు

*వర్తమాను పోషించేటటువంటియు, వర్తమాను మెత్తగాచేయునటువంటియునైన మూలిక ఒక ప్రత్యేక మిశ్రమమునకు రిజిస్టర్డ్ పేరు.

యూనాంనుంచి ఫ్రెంచివారు తక్షణం నిష్క్రమించాలి

సరిహద్దులో జరిగిన బహిరంగసభ అభ్యర్థన

కాశీబాద, జూన్ 7: భారత దేశంలోని ఫ్రెంచి పాలనలోనున్న యానాంలో జన బాహుళ్య నిర్ధారణ కార్యక్రమం అమలుజరపడం తో నిమిత్తంలేకుండా అవలపల నుంచి తక్షణం వెడలి పోవలసిందిగా ఫ్రెంచి ప్రభుత్వాన్ని కోరుతూ సుమారు రెండు వేల మంది యానాం పౌరులు ఈ నెల 8 తేదీ జరిగిన బహిరంగసభలో తీర్మానించారు. ప్రముఖ ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు పి. వి. భుయంకరరావు ఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ తీర్మానం పత్రికలను పారిస్‌లోని ఫ్రెంచి ప్రభుత్వానికి పంపించవలెనని కూడా ఆసభలో తీర్మానించారు.

యానాం పరిసరాలలో ఆసభా యేర్పాటు చేసుకొనడానికి అక్కడి ఫ్రెంచి అధికారులు సమ్మతించినందున సరిహద్దులోని ప్రధాన మార్గంలో ఆ సభ జరిగింది. శ్రీయుతులు చింతా సుబ్బారావు, వి. కమలం, తోట వెంకటేశ్వర్లు, వి. వెంకటస్వామి నాయుడు ప్రభృతులుకూడా సభలో ప్రసంగించారు.

తమ పాలన ఇకముందు కూడా సాగించుకొనడానికి వీలుగా తమ పలలోని ప్రజల మీద అధికారుల ద్వారాను, పోలీసుల ద్వారాను అక్కడి ఫ్రెంచి అధికారులు తీసుకువస్తున్న ఒత్తిడిని విమర్శించుతూ ఒక తీర్మానం చేశారు.

ప్రజాస్వామిక సంప్రదాయాలలో సంస్థలను నెలకొల్పడమే తమ అభిష్టమని చెప్పుకొంటున్న ఫ్రాన్సు ఫ్రెంచిఇండియా సమస్య గురించి, ఈపారి ప్రధాని మెహూ పారిస్ వచ్చు సందర్భంలో చర్చించ వలెనని కూడా ఆ తీర్మానంలో సూచించారు.

బ్రిటిష్ ప్రభుత్వం ఇండియా నుంచి నిష్క్రమించి పట్టు ప్రాంతంగా ఫ్రాన్సుకూడా ఇండియాలోని ఫ్రెంచి పాలనల నుంచి నిష్క్రమించకపోయినట్లయితే ఆయా ప్రజలు తమ స్వేచ్ఛకోసం పెద్ద ప్రక్రియ ఆ తీర్మానంలో యామీద ప్రకటించవలయునని తెలపడం జరిగింది.

75 కోట్ల కొత్తఋణం

చందాలు సంతృప్తికరంగా వున్నాయి

బొంబాయి, జూన్ 8: జాతీయాభివృద్ధి పథక నిర్వహణకుగానుజారీ చేసిన మొదటి 75 కోట్ల రూపాయల ఋణానికి చందాలు సంతృప్తికరంగా వసూలవుతున్నవని రిజర్వుబ్యాంకువారు తెలిపారు. చందాలు వచ్చుకుని అన్ని కేంద్రాలనుంచీ యింకా నివేదికలు చేరకపోవడంవల్ల జూన్ 9 తేదీ మధ్యాహ్నం వరకు చందాల జాబితాను మూసివేయమని రిజర్వుబ్యాంకు ప్రకటన తెలుపుతున్నది. ఈ ఋణానికి పూర్తిగా చందాలు వసూలు కావడంలో యెటువంటి కష్టమూ పుండదని యిక్కడ ఆర్థిక వర్గాలవారు భావిస్తున్నారు.

యునానీ రాజవైద్యుని అస్తమయం

హైదరాబాదు, జూన్ 8: హైద్రాబాదు యునానీ వైద్యశాఖకు డైరెక్టరుగా ఇదివరలో కొంతకాలం పనిచేసినట్టిన్నీ, రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారికి గౌరవ యునానీవైద్యుడుగా ఉంటూ వచ్చినట్టిన్నీ హకీం నజీర్ సుహమ్మద్ అలీగారు 55-వ ఏట యిబాళ సాయంత్రం ఇక్కడ మరణించారు.

హకీం సుహమ్మద్ అలీగారు సంవత్సరంబట్టి అస్వస్థులుగా ఉంటూ వచ్చారు.

సెక్రటేరియట్‌లోవున్న గుమాస్తాల సంఖ్య

మద్రాసు, జూన్ 8: సెక్రటేరియట్‌లో ఏ డిపార్టుమెంటులో ఎంతమంది గుమాస్తాలు పనిచేస్తున్నదీ జూన్ 12 తేదీలోగ తెలియజేయాలని ప్రభుత్వం నేడు పుత్తర్వు చేసింది. ఈ వివరాలక్రిందికి టైపిస్టులు, స్టేనో టైపిస్టులు కూడ వస్తారు. మే 15 తేదీనవున్న వారినిబట్టి జూన్ 12 లోగ వివరాలు [illegible] తుంటుంది.

బరంపురం ఎన్నిక నిలుపుదల

ఒరిస్సా హైకోర్టు జడ్జీ ఉత్తర్వు

కటక్, జూన్ 8: 1952 సం॥లో తయారుచేసిన ఒరిస్సా శాసనసభ ఓటర్ల జాబితా సక్రమమైనది కాదని, జూన్ 14వ తేదీన బరంపురం నియోజకవర్గం నుంచి ఒరిస్సా శాసనసభకు జరుగవలసిన ఉపఎన్నికను నిలుపుదల చేయవలసిందని, బరంపురం పౌరులు నల్లగుడు జాబులు చేసిన రిట్ దరఖాస్తులపై, ఒరిస్సా హైకోర్టు, సెషన్ జడ్జి (వేపనిశిలువుల్లో పనిచూసే జడ్జి) జగన్నాథమహంతిగారు బరంపురం నియోజకవర్గం ఉపఎన్నికను నిలుపుదల చేస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు. రిట్ దరఖాస్తులపై విచారణ, వేసవి శెలవుల అనంతరం ప్రారంభమౌతుంది. స్వ. వి.

ఉజ్బెకిస్తాన్‌లో ముస్లిం తత్వం

సోవియట్ రష్యా గాభరా

పారిస్, జూన్ 7: ఉజ్బెకిస్తాన్‌లో ముస్లిం తత్వం ప్రబలుతుండడాన్ని నిరసిస్తూ సోవియట్ రష్యా అధికార పత్రిక ఇజ్వెస్టియా ఇటీవల వ్రాసిన వ్రాతలవల్లముధ్య ఆసియాలోని సోవియట్ రిపబ్లికుల పాలన మరుగున్నట్టు మళ్ళీ అనిపిస్తున్నది. 'ఇజ్వెస్టియా' ఉజ్బెక్ అకాడమీ వర్గాలలోని కొందరు సభ్యులను ఈ ధోరణులకు లొంగనట్లు విరసించింది. స్థానిక మరణానంతరం సంగతి సందర్భాలు ఆలోచించగల వారిని నుట్టుపెట్టాలని ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. ఉజ్బెక్కులు, కొజక్‌ల మొదలైనవారిపై సోవియట్ ప్రభుత్వ ఆరోపణలలో ముఖ్యమైనది. 19-వ శతాబ్దపు నాయకులను వీరులుగా ఎంచే స్థానిక సంప్రదాయాలకు ప్రాధాన్యం కలుగుతున్నదని తీ ఈ ధోరణి ప్రభుత్వంపట్ల విధేయతకు విరుద్ధమని ప్రభుత్వం భావిస్తున్నది. ఇజ్వెస్టియా టర్కీ ప్రభుత్వ విధానాలు అభివృద్ధి నిరోధకమైనవని విమర్శించడం ముస్లిం రాజ్యాలతో స్నేహ సంపాదనకు దోహదకారి కాదని విమర్శకులు సూచిస్తున్నారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.

మహారాష్ట్ర క్లామం

అఖిలపక్ష సభ జరపడానికి నిర్ణయం

పూనా, జూన్ 7: క్షామానికి సరిఅయిన 8 మహారాష్ట్ర జిల్లాలలో శాశ్వతంగా నిర్మించాల్సిన ఇరిగేషను ప్రాజెక్టుల విషయమై కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రీయ ప్రభుత్వానికి వివరమైన పథకాలను సూచించడానికి ఆగస్టు మాసంలో అని పక్షాల వారితో కూడిన ఒక సభను సమావేశ పరచ క్షామ నివారణ సంఘంవారు నిశ్చయించారు. ఈ పథం 60 లక్షుల ప్రజలకు, దాదాపు 1 లక్ష ఎకరాలకు ఉపయోగపడుతుంది. స్వ. వి.

ఆయా ప్రదేశాల్లో యెట్టి ఇరిగేషను ప్రాజెక్టులు అవసరమో నిర్ణయించడానికి సభవారు ఒక కమిటీని గూడా యేర్పరిచారు. ఇందుకుగాను హైదరాబాదు, మధ్య ప్రదేశాలలో వున్న మరాటీ భాషా ప్రాంతాలను గూడా సర్వే చేయాలని సూచించారు.

'కరువు నివారణ పనులలో చేరుతున్న జారిసంఖ్య జాబితాకి హెచ్చుతున్నది. ఈ పనులలో చేరగోరేవారు విస్తారంగా వున్నారని తెలుస్తున్నది. ఇట్టి పరిస్థితులలో పనులు పూర్తికావడంవల్ల లేదా జాబితాలు రాయడంవల్ల ఈ పనులను కట్టిపెట్టి తేలికైనపరిస్థితి యేర్పడుతుంది. కనుక ప్రభుత్వం జారు పాతపనులను యింకా కొంతకాలం అట్టిపెట్టడము, లేదా కొత్తపనులను ప్రారంభించడము అవసరము. రాళ్లు పగలగొట్టేపని, రోడ్లు నిర్మించేపని మాత్రమేగాక కట్టల పోసేపనులు, చెరువులు తవ్వేపనులు ప్రారంభించాలి' అని సభవారు కోరుతున్నారు.

మధ్యభారత కొండ ప్రాంతంలో క్షామం

ఉజ్జయిన్, జూన్ 7: మధ్యభారత్ కొండ ప్రాంతాల్లో క్షామ పరిస్థితులు మేర్పడినవి. వాన చినుకు లేకపోవడంవల్ల ఈ ప్రాంతంలో మూడేండ్లనుంచి పరిస్థితి ఈ విధంగానే వున్నదనీ అని అ. భా. కిసాన్ పంచాయత్ అధ్యక్షుడు శ్రీ బ్రజేశ్వర్ దయాళు నేడు యిక్కడ ప్రకటించారు.

ఈ ప్రాంతాలలో క్షామనివారణకు రాష్ట్రీయ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని దయాళ్ గారు విమర్శించారు.